TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక




శుక్రవారం ఫిబ్రవరి 6, 2026 | సంపుటి :01 | సంచిక :21 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,



# ప్రజాపాలన అందిస్తుంటే విషం చిమ్ముతున్నారు

- ఓ కుటుంబం మొత్తం ప్రభుత్వం పడిపోవాలని చూస్తోంది
- అభివృద్ధి పనులకు రెండేళ్లలో రూ.17,442 కోట్లు ఖర్చు చేశాం
- ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియమ్మది
- పదేళ్లలో బిఆర్ఎస్ పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు
- బిజెపి అధ్యక్షుడు పాలమూరుకు వచ్చి హామీలపై మాట్లాడలేదు
- బిజెపికి ఈ ఎన్నికల్లో ఒక్కసీటు కూడా రాకుండా చేస్తాం
- కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో సిఎం రేవంత్
- పార్టీ అభ్యర్థులు క్షేత్రస్థాయిలో కలసి పనిచేయాలని హితవు

ప్రజా ప్రభుత్వం ఏర్పడి ప్రజాపాలన అందిస్తుంటే కొందరు విషం చిమ్ముతున్నారని సిఎం రేవంత్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోవాలని కుటుంబం మొత్తం దాడికి దిగుతోందని పరోక్షంగా కెసిఆర్ కుటుంబంపై ఆరోపణలు చేశారు. తెలంగాణలో 123 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్లలో అభివృద్ధి పనులకు రెండేళ్లలో రూ.17,442 కోట్లు ఖర్చు చేశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా గుమ్లాపూర్‌లో పర్యటించిన సీఎం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గుమ్లాపూర్‌లో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. తెలంగాణ ఏర్పాటు చేస్తామని సోనియాగాంధీ కరీంనగర్ గడ్డపై నుంచి మాట ఇచ్చారు. 2లో..

# కాంగ్రెస్‌కు దూరదృష్టి లేదు - రాజ్యసభలో ప్రధాని మోదీ



కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పార్టీకి దూరదృష్టి, ఎటువంటి ప్రణాళిక లేదన్నారు. తనతోపాటు ఓ వర్గంపైనా ద్వేషాన్ని పెంచుకుంటోందన్నారు. ఇటీవల లోక్‌సభలో చోటుచేసుకున్న పరిణామాలు తనను తీవ్రంగా బాధించాయన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో ప్రసంగించిన ప్రధాని మోదీ.. దీనిపై లోక్‌సభలో చర్చ జరగకపోవడం అత్యున్నత పదవికే అవమానకరమన్నారు. 2లో..

# రాయలసీమ అభివృద్ధిపై జగన్ చర్చకు సిద్ధమా?

- గత ఐదేళ్లు సీమను జగన్ నిర్లక్ష్యం చేశారు
- దమ్ముంటే 11న అసెంబ్లీ చర్చకు రావాలి
- విద్వేషాలు రెచ్చగొట్టేందుకే వైసీపీ దొంగ దీక్షలు
- సీమ లిఫ్ట్ ప్రాజెక్టు జగన్ హయాంలోనే ఆగింది
- 18 నెలల్లో 4.5 లక్షల కోట్ల పెట్టుబడులు

2లో




# బిజెపిని గెలిపిస్తే దండిగా నిధులు

**ప్రచారంలో హామీలు గుప్పించిన బండి**

మున్సిపాలిటీల్లో బిజెపిని గెలిపిస్తే నిధుల వరద పారిస్తానని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మున్సిపాలిటీలకు వచ్చేది కేంద్ర నిధులేనని అన్నారు. గ్రామ పంచాయతీలకు ఇప్పటికే కేంద్రం రూ.259 కోట్లు విడుదల చేసిందని, మున్సిపల్ ఎన్నికల్లో భాజపాని గెలిపిస్తే మొదటి విడతగా తెలంగాణకు రూ.500 కోట్లు తీసుకొస్తామని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. 2లో..



# పవన్‌తో పొత్తుతో విషం చిమ్ముతున్న బిజెపి

**తెలంగాణ వ్యతిరేకి పవన్ కళ్యాణ్**
**కాంగ్రెస్‌కు ఓటేస్తేనే అభివృద్ధి సాధ్యం: పొన్నం**



తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పొత్తుపెట్టుకుని బీజేపీ తెలంగాణపై విషం చిమ్మడాన్ని ప్రజలెవ్వరూ సహించరని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణను వ్యతిరేకించే విధానాలకు బీజేపీ పాల్పడుతుందని విమర్శించారు. ఒక వైపు తెలంగాణకు నిధులు ఇవ్వకుండా మోసం చేస్తున్న బీజేపీకి బుద్ధి చెప్పాలని కోరారు. మరోవైపు తెలంగాణ కండ్లు పడి ఆంధ్రా కొబ్బరి చెట్లు ఎండిపోయాయన్న పవన్ కళ్యాణ్ తెలంగాణలో ప్రచారం చేస్తామంటే ఎవరూ చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. తెలంగాణ ప్రజలను అవమానపరిచే విధంగా, వివక్షపూరితంగా మాట్లాడే వ్యక్తులతో పొత్తులు పెట్టుకుని వస్తున్న బీజేపీ ఆలోచనను తెలంగాణ మేధావులు,ప్రజలు ఆలోచించాలని కోరారు. హుస్నాబాద్‌లో ఆయన ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమన్నారు. అలాగే గత పదేళ్లలో బిఆర్ఎస్ చేసింది సున్నా అని అన్నారు.

# పదేళ్ల బిఆర్ఎస్ అభివృద్ధి... రెండేళ్ల కాంగ్రెస్ దోఖా పనులు

**తులం బంగారంవ చ్చినోళ్లు కాంగ్రెస్‌కు ఓటేయండి**
**సిరిసిల్ల ప్రచారంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**



2లో

# పామాయిల్ సాగు చరిత్రలో తొలిసారి ఆంధ్రప్రదేశ్‌లో

- మెట్రిక్ టన్నుకు రూ. 20,680 ప్రకటించిన కూటమి ప్రభుత్వం
- తెలంగాణ కంటే ఏపీ రైతులకు అదనపు ఆదాయం
- దశాబ్ద కాలంలోనే అత్యధికంగా కొత్త తోటల విస్తరణ
- మంత్రి అచ్చెన్నాయుడుకు పామాయిల్ రైతుల కృతజ్ఞతలు



పామాయిల్ పంట సాగు చరిత్రలో తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లోనే అధిక ధర లభిస్తోందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. గురువారం విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో పామాయిల్ రైతులు, అసోసియేషన్ సభ్యులు మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, 2025-26 ఆయిల్ ఇయర్ కు గాను 20.01 శాతం ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ రేషియోను ప్రభుత్వం ప్రకటించిందని పేర్కొన్నారు. దీనివల్ల రాష్ట్ర రైతులకు మెట్రిక్ టన్నుకు రూ. 20,680 ధర లభిస్తోందని, జనవరి నెలకు తెలంగాణ రైతులకు లభించిన రూ. 20,456 తో పోలిస్తే మన రైతులకు రూ. 224 అదనంగా అందుతోందని వివరించారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల పామాయిల్ రైతులకు ఆర్థిక భరోసా కలిగిందని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

ఆంధ్రప్రదేశ్ ఆయిల్ పామ్ విస్తీర్ణం, ఉత్పత్తి, ఉత్పాదకతలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 1.97 లక్షల మంది రైతులు 2.49 లక్షల హెక్టార్లలో ఈ పంటను సాగు చేస్తున్నారని, గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా మెట్రిక్ టన్నుకు సగటున రూ. 19,579 ధర లభించిందని వెల్లడించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 24,535 హెక్టార్లలో తోటల విస్తరణ జరిగిందని, ఇది ఒక రికార్డు అని పేర్కొన్నారు. ఇప్పటివరకు రూ. 181.28 కోట్ల నిధులు విడుదల చేసి, రూ. 137.28 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. జాతీయ నూనె గింజల మిషన్ కింద ఉచిత మొక్కలు, సాగు ప్రోత్సాహకాలు, డ్రిప్ పరికరాలపై సబ్సిడీలు అందిస్తూ రైతులకు అండగా ఉంటున్నామని మంత్రి వివరించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యల వల్ల రైతులు సంప్రదాయ పంటల నుంచి పామాయిల్ సాగు వైపు మొగ్గు చూపుతున్నారని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# ఏఐతో ఎంట్రీ లెవల్ ఉద్యోగాలు గల్లంతు: రమేశ్ దమానీ



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణంగా ఎంట్రీలెవల్ ఉద్యోగాలకు ముప్పు పొంచి ఉందని మార్కెట్ నిపుణుడు, ప్రముఖ మదుపరి రమేశ్ దమానీ అన్నారు. ఐఐటీలు, ఇతర టెక్ ఇన్‌స్టిట్యూట్లలో క్యాంపస్ ప్లేస్‌మెంట్లలో వచ్చే 'ఈజీ జాబ్స్' పోతాయని పేర్కన్నారు. గతంలో సులభంగా దొరికిన జాబ్స్ భవిష్యత్తులో లభించకపోవచ్చన్నారు. ఆంత్రోపిక్ సహా పలు ఏఐ సంస్థల రాకతో ఐటీ రంగంలో అలజడి నెలకొన్న నేపథ్యంలో ఆయన 'ఎన్డీటీవీ ప్రాఫిట్'తో మాట్లాడారు.

AI వల్ల ఏజెంటిక్ AI వంటి అభివృద్ధి రావడంతో ఈ మార్పు త్వరగా జరుగుతుందని రమేశ్ దమానీ అన్నారు. అలాగని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. 2లో..

# సంపాదకీయం

## సామాజిక న్యాయంపై కనిపించని కుట్ర

ఉన్నత విద్యా సంస్థలలో కుల ఆధారిత వివక్షను నివారించేందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) గత నెల 13న జారీ చేసిన కొత్త నిబంధనలు తీవ్ర అలజడికి దారితీశాయి. వాటిపై నెలకొన్న వివాదం ఉన్నత విద్యా సంస్థలలో సమానత్వాన్ని ప్రోత్సహించడం గురించి ఎంతమాత్రం కాదు. నిజ జీవిత పర్యవసానాలతో కూడిన రాజకీయ ప్రహసనమది. ఆరంభం నుంచి ముగిసే వరకు ఆ నాటకంలోని ప్రతి సన్నివేశం కూడా ద్వేష భావంతో నిండివున్నది. తొలుత పాటించిన వైఖరికి విరుద్ధమైన నిర్ణయం తీసుకుంది యూజీసీ. సామాజిక న్యాయం పట్ల ఉదాసీనత చూపే పాలనా వ్యవస్థ ఉన్నత విద్యా సంస్థలలో వివక్షను రూపుమాపేందుకు ఉద్దేశిస్తూ కొత్త నిబంధనలు జారీ చేసింది. ఆ తరువాత ఆ నిబంధనలకు వ్యతిరేకంగా భిన్నాభిప్రాయాన్ని ఉత్పత్తి చేశారు. పాలకులకు విధేయులు అయినవారు తమ సొంత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలకు పూనుకున్నారు. ఆధిపత్యాన్ని చలాయించేవారే తాము వేధింపులకు గురవుతున్నామని ఆక్రోశించారు. అంతిమంగా సర్వోన్నత న్యాయస్థానం రంగప్రవేశం చేసింది. వివక్ష నివారణకు నిబంధనలు రూపొందించి అమలుపరచాలని ప్రభుత్వాన్ని ఆదేశించిన అత్యున్నత న్యాయస్థానమే తీరా అవి జారీ అయిన తరువాత రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా లేవనే అభిప్రాయంతో వాటి అమలుపై స్టే విధించింది. యూజీసీ నిబంధనల అమలును సుప్రీంకోర్టు నిలిపివేయడం సాంకేతికంగా ఒక చిన్న విషయమే కావచ్చుకానీ పౌరులు, ప్రభుత్వం మధ్య రాజ్యాంగంలో పొందుపరచిన ఒక సున్నితమైన సామాజిక ఒప్పందాన్ని ఉల్లంఘించే న్యాయ నిర్ణయమది.

యూజీసీ నిబంధనలపై వివాదం విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో సామాజిక వివక్ష ఉందా లేదా అనే విషయంపై కాదు. ఉందనేది ఒక తిరుగులేని వాస్తవమని ఇటీవలే ప్రచురితమైన ఎన్.సుకుమార్ పుస్తకం 'ఝుర్వ ఐఅంఎతీఅఎఅఅఘ్అశీఅ ఖఅస జుఇఎశ్రీబంఅశీఅ ఱఅ ×అఎఱుఅ ఖఅఅజవతీంఓ్అవం: ా జతీఓ్అఝ్రీ =వటశ్రీవవ్ఱశీఅ' ధ్రువీకరించింది. ఆ అంశంపై ప్రస్తుతమున్న సమాచారంతో పాటు తాను స్వయంగా నిర్వహించిన సర్వే, విద్యార్థుల వ్యక్తిగత అనుభవాలు, సంస్థాగతమైన విశ్లేషణల ఆధారంగా ఉన్నత విద్యా సంస్థలలో కుల ఆధారిత వివక్ష వ్యవస్థాగతమైనదని సుకుమార్ నిరూపించారు. సంప్రదాయిక కుల పరపతి ఎలా ఆధునిక అవకాశాలకు ఆలంబన అవుతుందన్న విషయమై ప్రముఖ సామాజిక శాస్త్రవేత్త సతీశ్ దేశ్‌పాండే ప్రతిపాదన ఆధారంగా వ్యక్తిగత మేధా విజయాలకు అది దోహదం చేస్తున్న తీరుతెన్నులను సుకుమార్ వివరించారు.

దేశంలోని కొన్ని ఉత్కృష్ట ఉన్నత విద్యాసంస్థలలో దళిత విద్యార్థులు ఏ విధంగా నిందలు, దుర్భాషల నెదుర్కొంటున్నదీ సుకుమార్ పేర్కొన్నారు. అగ్రకులాలకు చెందిన విద్యార్థులు తమ సహచర విద్యార్థులు అయిన దళిత సామాజికులను 'కోటా సంతానం', 'కేటగిరీ వాలా', 'సర్కారీ దమాద్', 'సర్కారీ బ్రాహ్మిణ్', 'సద్దూస్' లేదా 'బెహెన్జీ' అని, ఇంకా చెప్పలేని మాటల్లో ఎత్తి పొడుస్తుంటారని సుకుమార్ తెలిపారు. ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాలు, మూల్యాంకనాలు, పరిశోధనా పర్యవేక్షణలు, పాలనా వ్యవహారాలు, క్రమశిక్షణా యంత్రాంగాలలో సర్వత్రా కుల ఆధారిత వివక్ష పరివ్యాప్తమై ఉంది. పది విశ్వవిద్యాలయాలలో 600 మంది విద్యార్థినీ విద్యార్థులతో నిర్వహించిన ఇంటర్వ్యూల ఆధారంగా సుకుమార్ ఈ వాస్తవాలు వెల్లడించారు. వైవాలు, ఇంటర్వ్యూలలో తాము వివక్షకు గురవుతున్నామని మూడింట రెండువంతుల మంది విద్యార్థులు వెల్లడించారు. ఆ వివక్షకు ప్రాథమిక కారకులు అధ్యాపకులే అని 60శాతం మంది విద్యార్థులు నిర్ధారించారు. అంతే శాతం మంది దళిత పరిశోధక విద్యార్థులు తాము పర్యవేక్షణాపరమైన దోపిడీకి గురవుతున్నామని తెలిపారు. మరి ఓబీసీల విషయంలో ఈ వివక్ష ఎలా ఉందని మీరు ప్రశ్నించవచ్చు. మన విశ్వవిద్యాలయాలలో ఆ విద్యార్థుల అనుభవాలు ఆ ఉన్నత విద్యా సంస్థలు ప్రజాస్వామిక నెలవులుగా లేవు అని మాత్రమే స్పష్టం చేస్తున్నాయి.

ఈ వివక్షను అరికట్టేందుకు 2012లో యూజీసీ జారీ చేసిన నిబంధనలను రూపొందించడంలో ఆ సంస్థ సభ్యుడిగా నేనూ పాలుపంచుకున్నాను. ఆ తొలి నిబంధనలను అమలుపరిచేందుకు నిర్దేశించిన సంస్థాగత ఏర్పాట్లు సంతృప్తికరంగా లేవు. వాటితో పోల్చితే ఇటీవలి కొత్త నిబంధనలు సంస్థాగత ఏర్పాట్ల విషయంలో చాలా మెరుగ్గా ఉన్నాయి. వివక్షను ఇవి విస్తృత ప్రాతిపదికన నిర్వచించాయి. వేధింపులు, వ్యక్తిగతంగా బాధించడం, వ్యతిరేకత చూపించడం మొదలైనవి కూడా వివక్ష కిందకు వస్తాయి. మరింత స్పష్టంగా చెప్పాలంటే ప్రత్యక్ష, పరోక్ష వివక్షలు అన్నిటినీ రూపుమాపడమే కొత్త నిబంధనల లక్ష్యంగా ఉన్నది.

కొత్త నిబంధనలు ప్రశస్తమైనవి అనడంలో సందేహం లేదు. సమస్యల్లా వాటిని ఆచరణలోకి తీసుకురావడమే. ఇదిగో, ఈ విషయంలోనే సంకల్పం కొరవడుతోంది. 2012లో యూజీసీ జారీ చేసిన నిబంధనలు కాగితాల మీదనే ఉండిపోయాయి. వాటి గురించి విద్యార్థులకు తెలియనే తెలియదు. మరి 2026లో జారీ అయిన కొత్త నిబంధనల పరిస్థితి అందుకు భిన్నంగా ఉంటుందా?

ఈ వ్యవహారం ఒక న్యాయ వివాదం కాదు. ఒక న్యాయ వివాదంగా అది రూపొందకూడదు. విద్యా సంస్థల్లో వివక్షకు వ్యతిరేకంగా యూజీసీ జారీ చేసిన పాత నిబంధనలు, కొత్త నిబంధనలు రెండూ కూడా రాజ్యాంగం నుంచి స్ఫూర్తి పొందినవే. 'కులం, సంప్రదాయం, మతం, భాష, జాతి, జెండర్, వైకల్యం' ఆధారంగా ఎటువంటి వివక్ష చూపడానికి వీలులేదని పాతవీ, కొత్తవీ రెండూ స్పష్టం చేశాయి, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన విద్యార్థులకు సంభావ్య వివక్ష నుంచి రక్షణ కల్పించాలని పాత నిబంధనలు నిర్దేశించాయి. ఆ సామాజిక వర్గాలకు తోడుగా ఓబీసీలకు కూడా అటువంటి రక్షణ కల్పించాలని కొత్త నిబంధనలు పేర్కొన్నాయి. గమనార్హమైన వాస్తవమేమిటంటే 2019లో రోహిత్ వేముల, పాయల్ తాడ్వి (విశ్వవిద్యాలయాలలో వేధింపులు, మానసిక క్షోభకు గురై ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులు)ల మాతృమూర్తులు దాఖలు చేసిన ఒక కేసులో సర్వోన్నత న్యాయస్థానం నిర్దిష్ట ఆదేశాల మేరకు కొత్త నిబంధనలను యూజీసీ జారీ చేసింది. జస్టిస్ (ఇప్పుడు సీజేఐ) సూర్యకాంత్,

# కాంగ్రెస్‌కు దూరదృష్టి లేదు - రాజ్యసభలో ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

**భారత్ పరపతి పెరుగుతోంది..**

"దేశంలో ప్రతిభావంతులైన యువతకు కొరత లేదు. దేశం సరైన మార్గంలో వేగంగా పురోగమిస్తోంది. యూపీఏ హయాంలో భారత్ 11వ ఆర్థిక వ్యవస్థగా ఉంటే.. ఎన్డీయే హయాంలో మూడో స్థానానికి చేరుకోనుంది. ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోంది. గతంలో మనతో ఒప్పందానికి పలు దేశాలు ముందుకొచ్చేవి కావు. ఇప్పుడు అభివృద్ధి చెందిన దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాం. భారత్ వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన పరిస్థితి లేదు. ఈయూ కూటమితో అనేక ఒప్పందాలు చేసుకున్నాం. వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. అమెరికాతో ట్రేడ్ డీల్ తర్వాత భారత్‌కు మరింత బలం పెరుగుతుంది. మన యువతకు ఎక్కువ లబ్ధి జరగనుంది.

**ప్రపంచ దేశాలు స్వాగతం పలుకుతున్నాయి..**

తయారీ రంగంలో బలమైన ఎకో సిస్టమ్ ఉంటేనే ఒప్పందాలకు ముందుకొస్తారు. రిఫార్మ్, పెర్‌ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్.. నినాదంతో దూసుకెళ్తున్నాం. అన్ని విషయాల్లో పోటీ పడేందుకు భారత్ ఇప్పుడు సిద్ధంగా ఉంది. అనేక దేశాల్లో వృద్ధుల సంఖ్య పెరుగుతుండగా.. మనదగ్గర యువత జనాభా అధికంగా ఉంది. మన యువతకు ప్రపంచ దేశాలన్నీ స్వాగతం పలుకుతున్నాయి.

**ఎన్నో సంస్కరణలు తెచ్చాం..**

బ్యాంకుల బలోపేతానికి అనేక సంస్కరణలు తెచ్చాం. ప్రభుత్వ రంగ సంస్థలకు అండగా నిలిచాం. బ్యాంకుల నుంచి ఇప్పుడు పేదలకు రుణాలు అందుతున్నాయి. ముద్ర యోజన ద్వారా అనేక మంది స్వయం ఉపాధి పొందుతున్నారు. దీని కింద రూ.30లక్షల కోట్ల రుణాలు ఇచ్చాం. 10కోట్ల మంది స్వయం సహాయక సంఘాల మహిళలు లబ్ధి పొందారు. 2014 తర్వాత ప్లానింగ్ కమిషన్‌ను తీసేసి నీతిఆయోగ్‌ను తెచ్చాం. ఇది వేగంగా, సమర్థంగా పనిచేస్తోంది.

**చొరబాటుదారులను రక్షిస్తున్నారు..**

అక్రమార్కులను రక్షించేందుకు బెంగాల్ ప్రభుత్వం కోర్టును ఆశ్రయిస్తోంది. అభివృద్ధి చెందిన దేశాలు కూడా అక్రమ వలసదారులను బయటకు పంపించివేస్తున్నాయి. బెంగాల్‌లో మాత్రం అటువంటి వారిని రక్షించే ప్రయత్నం చేస్తున్నారు. దేశ ప్రజల హక్కులు హరిస్తున్నారు" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# ఏఐతో ఎంట్రీ లెవల్ ఉద్యోగాలు గల్లంతు: రమేశ్ దమానీ

మొదటి పేజీ తరువాయి

కొత్త ఉద్యోగావశాలకు ఢోకా ఉండబోదన్నారు. కొత్తగా ఉద్యోగ సృష్టి జరుగుతుందని, భవిష్యత్‌లో మాత్రం ఐటీ రంగానికి వచ్చే ఇబ్బందేమీ ఉండబోదని పేర్కొన్నారు. యూట్యూబ్ ఇన్‌ఫ్లూయెన్సర్ అనే జాబ్ ఒకటి ఉంటుందని 80ల్లో ఎవరూ ఊహించి ఉండరని పేర్కొన్నారు. అదే మాదిరిగా ఏఐ కూడా కొత్త అవకాశాలను సృష్టిస్తుందని చెప్పుకొచ్చారు.

ఐటీ షేర్లను భయపెట్టిన ఆంథ్రోపిక్.. ఏంటీ ఏఐ టూల్..?

భారత్‌లోని టాప్-7 సాఫ్ట్‌వేర్ కంపెనీల మొత్తం విలువ 350 బిలియన్ డాలర్లు కాగా.. ఏఐ కంపెనీ ఆంథ్రోపిక్ ఒక్క దాని విలువే 350 బిలియన్ డాలర్లు అని దమానీ పేర్కొన్నారు. ఆయా ఐటీ కంపెనీల్లో మొత్తం 16 లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తుండగా.. ఆంథ్రోపిక్‌లో కేవలం 2 వేల మంది మాత్రమే పనిచేస్తున్నారని తెలిపారు. ఏఐ కారణంగా పెద్ద పెద్ద ఐటీ కంపెనీలు తమ ఖర్చులను తగ్గించుకునేందుకు గతేడాది ఉద్యోగులను తొలగించిన విషయాన్ని గుర్తు చేశారు. 2025లో సుమారు 55 వేల మంది ఉద్యోగాలు కోల్పోయారు.ది

# పదేళ్ల బిఆర్ఎస్ అభివృద్ధి... రెండేళ్ల కాంగ్రెస్ దోఖా పనులు

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రధాన పార్టీలకు చెందిన కీలక నేతలు ప్రచారంలో ఫుల్ బిజీగా ఉన్నారు. గురువారం సిరిసిల్ల పట్టణం బివైనగర్ లో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కేటీఆర్ పాల్గొన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే సిరిసిల్ల జిల్లాను తీసేస్తారని ఆయన విమర్శించారు. 'ఓవైపు అభివృద్ధి చేసిన బీఆర్ఎస్, మరోవైపు ఇచ్చిన హామీలు మరచిన కాంగ్రెస్, ఎప్పుడో ఒకసారి దేవుని పేరు చెప్పుకుని వచ్చే బీజేపీ పార్టీలు ఉన్నాయి. ఎవరికి ఓటు వేయ్యాలో మీరే నిర్ణయించుకోవాలి' అని కేటీఆర్ అన్నారు.

ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రధాన పోటీ గత పదేళ్లలో ప్రజల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన బీఆర్ఎస్ పార్టీకి, గడిచిన రెండేళ్లలో ఉన్న సంక్షేమ పథకాలను ఎత్తివేసిన కాంగ్రెస్ పార్టీకి మధ్య ఉన్నదని కేటీఆర్ చెప్పారు. మరోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేస్తేనే తగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తిరిగి ప్రారంభమవుతాయని, ఆ దిశగా ఈ మున్సిపల్ ఎన్నికలతోనే కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకునే కార్యక్రమం ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీని గనుక ఈ మున్సిపల్ ఎన్నికల్లో నిలదీయకుంటే, ఇచ్చిన హామీల మోసంపైన ప్రశ్నించకుంటే, మరో మూడు సంవత్సరాల దాకా అంటే శాసనసభ ఎన్నికల వరకు ప్రజలకి ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే అధికారం, అవకాశం రాదని చెప్పారు. ఇప్పుడు గనుక ప్రభుత్వానికి ఒక హెచ్చరిక చేసేలా సురుకు పెట్టకుంటే కాంగ్రెస్ పార్టీ తన మోసాలను కొనసాగిస్తుందని అన్నారు. కాంగ్రెస్ వాళ్లు తులం బంగారం ఇస్తానన్నారు. కానీ, వాళ్లు ఉన్న పుస్తెలు ఎత్తుకు పోయే రకం. నాపై కోపంతో బతుకమ్మ చీరలు బంద్ చేశారు. నేతన్నల బతుకుదెరువుపై దెబ్బ కొట్టారు. దేవుని గుడి వద్ద ఉండి అడుక్కుతినేవారిలాగా, దేవుని పేరుతో ఓట్లడుక్కోవడానికి మాత్రమే బీజేపీ వారే వస్తారు. అలానే కాంగ్రెస్ కు ఓటేస్తే సిరిసిల్ల జిల్లాను తీసేస్తారు. తులం బంగారం వచ్చిన వారు కాంగ్రెస్ కు ఓటెయ్యండి, రానివారు బీఆర్ఎస్‌కు ఓటెయ్యండి. సిరిసిల్ల బతుకుదెరువు లేకుండా చేసినోడికి, గట్టి బుద్ధి చెప్పాలి' అని కేటీఆర్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక వార్డుల ప్రజలను, పట్టణ ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఇప్పటికే అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. మున్సిపల్ ఎన్నికల కోసం మరోసారి అబద్ధాలు చెబతోందని విమర్శించారు. కాంగ్రెస్ మాటలు నమ్మి ఓటు వేస్తే మరోసారి మోసపోయినట్లు అవుతుందని చెప్పారు. కేటీఆర్ ఇంకా ఏమన్నారో ఆయన మాటల్లోనే.. 'మున్సిపల్ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుబంధు వేస్తానని చెబుతున్నారు. కానీ ఇప్పటికీ ఎన్ని పంట కాలాలు గడిచాయి..? ఎన్నిసార్లు రైతుబంధు వేసిండో చెప్పాలి. రైతుబంధు రైతన్నల ఖాతాలో వేయడానికి ముఖ్యమంత్రికి మున్సిపల్ ఎన్నికలు ఏ విధంగా అడ్డు వస్తున్నాయి? కేవలం ఎన్నికలు అయిపోయేంత వరకు ఆశ చూపించి, మరొకసారి మోసం చేయడానికే రేవంత్ రెడ్డి ఈ మాట చెబుతున్నారు. అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి కార్యక్రమాలను కూడా పక్కన పెట్టారు. ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అందరినీ మోసం చేస్తున్నది. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మళ్లీ కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి ఓటువేస్తే.. మళ్లీ మోసపోవడం ఖాయం' అని కేటీఆర్ అన్నారు. 'ముఖ్యమంత్రికి చేతిలో అధికారం, అవకాశం ఉన్నప్పుడు మాజీ సీఎం కేసీఆర్‌ను తిట్టవలసిన అవసరం ఏమున్నది? చేతనైతే ప్రజలకు మంచి చేయాలి, ఇచ్చిన హామీలు అమలు చేయాలి. కానీ కేసీఆర్‌ను తిట్టవలసిన అవసరం ఏముంది..? ప్రతి అంశంలో అడ్డగోలుగా మాట్లాడటం, అబద్ధాలు ఆడటం తప్పించి, ఈ రెండేళ్ళలో ఒక్కటంటే ఒక్క మంచి పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేదు. కేసీఆర్ ఏర్పాటు చేసిన చిన్న జిల్లాలను తీసివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతున్నది. ఈ ఎన్నికల్లో జిల్లా కేంద్రాలను రద్దు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ మాటలు చూసి ఓటు వేయాలి. జిల్లాలు ఎత్తివేస్తామని చెప్పిన తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటువేస్తే అది మంచా, చెడా అన్న

విషయాన్ని గుర్తించి ఓటు వేయాలని కేటీఆర్ సూచించారు.

# రాయలసీమ అభివృద్ధిపై జగన్ చర్చకు సిద్ధమా?

మొదటి పేజీ తరువాయి

గత ఐదేళ్లు రాయలసీమను నిర్లక్ష్యం చేసిన జగన్ నేడు దీక్షల పేరుతో డ్రామాలు ఆడితే ప్రజలు నమ్మరని ఆర్, బీ శాఖ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి మండిపడ్డారు. సీమ అభివృద్ధిపై చర్చకు సిద్ధమని, దమ్ముంటే వైసీపీ నేతలు అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు. గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడారు. జగన్ తన హయాంలో సీమ ప్రాజెక్టులకు 2 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదని, చంద్రబాబు తెచ్చిన డ్రిప్ ఇరిగేషన్ ను రద్దు చేసి రైతులకు అన్యాయం చేశారని విమర్శించారు.

రాయలసీమ ఎత్తిపోతల పథకం 2020లో జగన్ సీఎంగా ఉన్నప్పుడే ఆగిపోయిందని, బీఆర్ఎస్ నేతలు కేసులు వేసినా ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. కేసీఆర్ తో బిర్యానీలు తిన్నప్పుడు సీమ ప్రాజెక్టులు గుర్తుకు రాలేదా అని నిలదీశారు. వైఎస్ఆర్ కుటుంబం సీమ పేరుతో వేల కోట్లు సంపాదించి ప్యాలెస్ లు కట్టుకుందని ఆరోపించారు. చంద్రబాబు హయాంలో ముచ్చుమర్రి ద్వారా నీటి తరలింపునకు అడుగులు పడితే, జగన్ కేవలం మట్టి పనులు చేసి బిల్లులు వాడుకున్నారని ధ్వజమెత్తారు. అన్నమయ్య ప్రాజెక్టు బాధితులను కూడా జగన్ పట్టించుకోలేదని తెలిపారు.

కూటమి ప్రభుత్వం 18 నెలల్లో సీమకు 4.5 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చిందని, 2.5 లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయని వెల్లడించారు. ఇప్పటికే 8 వేల కోట్లు సీమ ప్రాజెక్టులకు ఖర్చు చేసి జలకళ తెచ్చామని పేర్కొన్నారు. జగన్ కు దమ్ముంటే ఈ నెల 11న 11 మంది ఎమ్మెల్యేలతో అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలని బీసీ జనార్థన్ రెడ్డి స్పష్టం చేశారు.

# బిజెపిని గెలిపిస్తే దండిగా నిధులు

మొదటి పేజీ తరువాయి

హుజూరాబాద్ సూపర్ బజార్ చౌరస్తాలో గురువారం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. కేంద్రం నుంచి అభివృద్ధి పనుల కోసం రూ.వందల కోట్లు తీసుకొచ్చాం. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని పరికరాలు తీసుకొస్తే రాష్ట్ర ప్రభుత్వం సరైన సిబ్బందిని నియమించట్లేదు. గత పదేళ్ల నుంచి హుజూరాబాద్ అభివృద్ధి చెందలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలు అమలు నెరవేర్చిందా? ఈ ప్రభుత్వం హుజూరాబాద్ మున్సిపల్ అభివృద్ధికి ఒక్కపైసా ఇవ్వలేదు. ఈ ఎన్నికల్లో భాజపాను గెలిపిస్తే ఇక్కడ మినీ స్టేడియం నిర్మిస్తాం. కాంగ్రెస్‌ను గెలిపిస్తే అన్ని ట్యాక్సులు పెంచుతారు. మేం దిల్లీ నుంచి నిధులు తీసుకొచ్చి హుజూరాబాద్‌ను అభివృద్ధి చేయిస్తామని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.

# ప్రజాపాలన అందిస్తుంటే విషం చిమ్ముతున్నారు

మొదటి పేజీ తరువాయి




ఏపీలో పార్టీ అధికారం కోల్పోయినా మాట తప్పకుండా తెలంగాణ ఇచ్చారు. తెలంగాణను కాంగ్రెస్ ఇచ్చినా.. బీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టారు. ప్రజా తీర్పును కాంగ్రెస్ పార్టీ శిరసావహించింది. పదేళ్లలో పన్నుల రూపంలో రూ.20లక్షల కోట్లు ప్రజలు ప్రభుత్వానికి కట్టారు. కానీ, పదేళ్లలో పేదలకు రెండు పడక గదుల ఇళ్లు కూడా కట్టించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో మున్సిపల్ ఎన్నికలు వచ్చాయి. పాలమూరు జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి భాజపా జాతీయ అధ్యక్షుడిని తీసుకొచ్చారు. కాళేశ్వరం, పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వలేదు, మెట్రో రైలు మంజూరు చేయలేదు..మూసీకి నిధులు ఇవ్వలేదు. రీజినల్ రింగ్‌రోడ్డు పూర్తి చేస్తామని చెప్పలేదు. ఇవేమీ ఇవ్వకుండా భాజపా జాతీయ అధ్యక్షుడిని ఎందుకు తీసుకొచ్చారని ప్రశ్నించారు. దేశంలోని భాజపా అగ్రనేతలందరినీ ఎన్నికల ప్రచారానికి తీసుకొచ్చినా ఒక్క మున్సిపాలిటీ అయినా గెలుస్తారా? కాంగ్రెస్ సత్తా ఏంటో భాజపాకు చూపిస్తాం అని రేవంత్ అన్నారు. భాజపా, బీఆర్ఎస్ బంధం ఫెవికాల్ బంధం కాదా?. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అవయవదానం చేసింది. ఓట్లు, సీట్లు దానం చేసి 8 చోట్ల భాజపా ఎంపీలను గెలిపించారు. 8 చోట్ల డిపాజిట్లు కోల్పోయినా తామే గెలుస్తామని బీఆర్ఎస్ రంకెలేస్తోంది. బీఆర్ఎస్ రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం..మూడేళ్లలోనూ కూలేశ్వరం అయింది. కాళేశ్వరాన్ని బీఆర్ఎస్ ఏటీఎంలా వాడుకుందని మోదీ, అమిత్ షా స్వయంగా చెప్పారు. కానీ, కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరిపించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిస్తే.. ఇప్పటి వరకు కేంద్రం స్పందించలేదు. దీనిపై కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు. రాజకీయాల్లో డబ్బులతో కాదు.. నమ్మకంతోనే గెలుస్తామని మున్సిపల్ ఎన్నికల బరిలో దిగిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. 'ప్రజలకు నమ్మకం కలిగించండి.. అదొక్కటే మిమ్మల్ని గెలిపిస్తుంది' అని వారికి స్పష్టం చేశారు. గురువారం నాడు కరీంనగర్‌లో మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారితో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. ఇవి కార్యకర్తల ఎన్నికలని తెలిపారు. కార్యకర్తలకు సముచిత స్థానం ఇచ్చినప్పుడే పార్టీ బలపడుతుందని పేర్కొన్నారు. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని నేతలకు ఆయన సూచించారు. అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లల్లో ఎన్నో సంక్షేమ పథకాలను అందించామని.. ఇంకా చేయాల్సింది ఎంతో ఉందన్నారు రేవంత్ రెడ్డి. అయితే అధికార పార్టీలో టికెట్ ఆశించే వాళ్లు ఎక్కువగా ఉండటం సహజమని.. ఎంతో మంది పోటీ పడ్డా.. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ దక్కడం మీ అదృష్టమని అభ్యర్థులకు సోదాహరణగా వివరించారు. ఒక్క ఓటు.. గెలుపు ఓటములను నిర్ణయిస్తుందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. టికెట్ రాని వారిని కూడా సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలంటూ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థలకు దిశానిర్దేశర చేశారు ముఖ్యమంత్రి. పదేళ్ల పాలనలో గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోయినా మన ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు అందించామని చెప్పుకొచ్చారు. పేదలకు సన్న బియ్యం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామని వివరించారు. మహిళా గ్రూపులకు సున్నా వడ్డీ రుణాలు అందించామని పేర్కొన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించామన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని చెప్పారు. పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలతోపాటు వాటి వల్ల చేకూరిన లబ్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని మున్సిపల్ అభ్యర్థులకు స్పష్టం చేశారు. మనం అబద్దాలు చెప్పాల్సిన పనిలేదని.. ప్రభుత్వం చేసిందే ప్రజలకు చెప్పండంటూ వారికి సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. సభలో మంత్రులు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శుక్రవారం ఫిబ్రవరి 6, 2026

# నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే నల్లమిల్లి: జనసేన నేత రావాడ నాగు

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**



అభివృద్ధి కి మారుపేరు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అంటూ అనపర్తి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త రావాడ నాగు ప్రశంసలు కురిపించారు. గురువారం రావాడ నాగు "భారతీయ వెలుగు" జిల్లా ప్రతినిధి సత్తి వెంకటరెడ్డి తో మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గ ప్రగతి లో కెనాల్ రోడ్డు అభివృద్ధి మరో మైలు రాయి అని అన్నారు.ఎన్నో ఏళ్ళుగా ప్రయాణించడానికి వీలు లేకుండా అధ్వాన్నంగా ఉన్న కాకినాడ - రాజమహేంద్రవరం కెనాల్ రోడ్డు కు మహర్దశ తీసుకొచ్చిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని నాగు అన్నారు.కెనాల్ రోడ్ నాలుగు లైన్ల రోడ్డు గా విస్తరించేందుకు ఎమ్మెల్యే చూపిన చొరవ, కృషి మరువలేనిదని రామకృష్ణారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత అని జనసేన నేత రావాడ నాగు కొనియాడారు.

# కూకట్పల్లిలో త్రిమూర్తి శివ జయంతి సందర్భంగా జెండా ఆవిష్కరణ...





**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి..**
కూకట్‌పల్లి వివేకానంద నగర్‌లోని బ్రహ్మకుమారీస్ సుఖ్ శాంతి భవన్‌లో 90'వ త్రిమూర్తి శివ జయంతి సందర్భంగా గురువారం ఉదయం ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివ జయంతి వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, ఐక్యత, నైతిక విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.
ప్రపంచ శాంతి, సద్భావన కోసం బ్రహ్మకుమారీస్ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయం అని రాజేశ్వరరావు అన్నారు. అనంతరం ధ్యానం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ సోదరీమణులు, స్థానిక ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేటినుండి అంబటి మల్లేష్ మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట లో గల భారత్ నగర్ యువసేన గ్రౌండ్స్ లో అంబటి మల్లేష్ మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్ శుక్రవారం నుండి ప్రారంభం కానున్నట్లు మూసాపేట డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ తెలియజేశారు. భరత్ నగర్ యువసేన గ్రౌండ్స్ లో 6,7,8 తేదీలలో వాలీబాల్ టోర్నమెంట్లో జరుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లు తదితరులు హాజరవుతారని తెలియజేశారు.

# వీర్రెడ్డి మృతి పార్టీ కి తీరని లోటు:: మాజీ ఎమ్మెల్యే "సత్తి"



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి అనపర్తి):**
వైఎస్సార్ సీపీ బిక్కవోలు మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు నల్లమిల్లి వీర్రెడ్డి(48) ఆకస్మిక మృతి ఆ కుటుంబానికే కాకుండా పార్టీ కి తీరని లోటని అనపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు.బుధవారం బిక్కవోలు మండలం కొంకుదురు లో వీర్రెడ్డి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పరామర్శించి ఓదార్చారు.పార్టీ కార్యక్రమాల్లో వీర్రెడ్డి ఎంతో చురుగ్గా పాల్గొనేవారని అన్నారు.పరామర్శించిన వారిలో ఏపీ మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,కొంకుదురు సొసైటీ మాజీ చైర్మన్ సత్తి నాగిరెడ్డి (రాజా), ఎంపీటీసీ పివి,బాబీ తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు శ్రీసిటీ ఉద్యోగుల మృతి

సూళ్లూరుపేట హోలిక్రాస్ సర్కిల్ వద్ద జాతీయ రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరూ శ్రీసిటీ ఉద్యోగులు దుర్మరణం చెందారు. పోలీసుల కథనం మేరకు శ్రీసిటీ ప్రైమరీ ఎలక్ట్రికల్ పరిశ్రమలో పనిచేసే తమిళనాడుకు చెందిన రాజశేఖర్ (33), సూళ్లూరుపేట గాండ్లవీధికి చెందిన గోపిశెట్టి శ్రావణి (31) విధి నిర్వహణ ముగించుకుని మోటారు సైకిల్‌పై వస్తుండగా హోలిక్రాస్ సర్కిల్ వద్ద జాతీయ రహదారిపై సూళ్లూరుపేటకు వచ్చేందుకు తిరుగుతుండగా అదేవైపు వస్తున్న కంటైనర్ లారీ వెనుక నుంచి ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో వివాహిత శ్రావణి అక్కడికక్కడే మృతి చెందింది. తీవ్ర గాయాలపాలై ప్రాణపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న రాజశేఖర్‌ను హైవే మొబైల్ వాహనం ద్వారా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. తమిళనాడు ఆరణి ధర్మారంకు చెందిన రాజశేఖర్ సూళ్లూరుపేటలోనే అద్దె ఇంట్లో ఉంటూ రోజూ శ్రీసిటీకి వెళ్లేవాడు. సూళ్లూరుపేటకు చెందిన శ్రావణి కూడా అదే పరిశ్రమలో పనిచేస్తుంది. మంగళవారం నైట్ షిఫ్ట్ కావడంతో డ్యూటీకి వెళ్లింది.
డ్యూటీ ముగించుకుని రాజశేఖర్‌తో కలిసి మోటారు సైకిల్‌పై వస్తుండగా జరిగిన ప్రమాదంలో ఇద్దరూ ప్రాణాలు కోల్పోయారు.

# ప్రజాస్వామ్యం అంటే ఇదే.. రేవంత్‌కే క్రెడిట్ !

**భారతీయ వెలుగు ప్రతినిధి హైదరాబాద్**
తెలంగాణలో ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల సరళి, గతంతో పోలిస్తే గణనీయమైన మార్పును సూచిస్తోంది. ముఖ్యంగా ఏకగ్రీవాల పేరిట జరిగే రాజకీయ దౌర్జన్యాలకు స్వస్తి పలికి, ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టే దిశగా రేవంత్ రెడ్డి సర్కార్ అడుగులు వేసింది. గతంలో స్థానిక సంస్థల ఎన్నికలు అంటేనే భయం, బెదిరింపులు, నామినేషన్లు వేయనివ్వకుండా అడ్డుకోవడం వంటి వార్తలు నిత్యకృత్యంగా ఉండేవి. అధికార పార్టీ నేతలు తమ బలాన్ని ఉపయోగించి ప్రతిపక్ష అభ్యర్థులను నామినేషన్లు వెనక్కి తీసుకోవాలని ఒత్తిడి చేయడం ద్వారా వందల సంఖ్యలో ఏకగ్రీవాలు చేసుకునే సంప్రదాయం ఉండేది. కానీ ఇప్పుడు ఎవర్నీ బెదిరించలేదు. ఎవరూ నామినేషన్లు వేయకుండా ఆగిపోలేదు. అంతా ప్రశాంతంగాఎన్నికల బరిలో నిలబడ్డారు.

## గతంలో ఏకగ్రీవాలు ఎక్కువ

కేసీఆర్ హయాంలోనూ మున్సిపల్ ఎన్నికల్లో తిరుగులేని విజయాలు సాధించడానికి అన్ని రకాల అప్రజాస్వామ్య పద్ధతుల్ని పాటించారు. ఏకగ్రీవాల దగ్గర నుంచి ఇతర పార్టీలకు చెందిన బలమైన అభ్యర్థులు నిలబడకుండా చేయడం వరకూ చాలా చేసారు. అయితే, ప్రస్తుతం రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో ఆ పరిస్థితి పూర్తిగా మారింది. కేవలం 12 వార్డులు మాత్రమే



ఏకగ్రీవం కావడం, అందులోనూ కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్ష బీఆర్ఎస్ కూడా రెండు స్థానాలను గెలుచుకోవడం.. ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరుగుతున్నాయని చెప్పడానికి నిదర్శనం.

## జగన్ నుంచి ఏమీ నేర్చుకోని రేవంత్

ప్రజాస్వామ్యంలో ప్రజల ఓటు హక్కును కాలరాస్తే ఫలితాలు ఎలా ఉంటాయో ఆంధ్రప్రదేశ్ 2021 మున్సిపల్ ఎన్నికలు రుజువు చేశాయి. అప్పట్లో జగన్ సర్కార్ హయాంలో ఏకంగా 578 వార్డులు ఏకగ్రీవమయ్యాయి, అందులో 570 వైసీపీ ఖాతాలోకే వెళ్లాయి. ఇలా బలవంతంగా ప్రజాభిప్రాయాన్ని తొక్కిపెట్టడం వల్ల ప్రజల్లో వ్యక్తమైన నిశ్శబ్ద ఆగ్రహమే ఆ తర్వాత జరిగిన సాధారణ ఎన్నికల్లో వైసీపీని కోలుకోలేని దెబ్బ తీసింది. ప్రజలు తమకు ఇష్టమైన నాయకుడిని ఎన్నుకునే అవకాశం కోల్పోయినప్పుడు, ఆ అసంతృప్తిని ఓటు రూపంలో చూపిస్తారనే సత్యాన్ని రేవంత్ రెడ్డి గుర్తించినట్లు కనిపిస్తోంది.

## ప్రజాస్వామ్య విలువలకు రేవంత్ పెద్దపీట

రాజకీయాల్లో గెలుపు కంటే ప్రజాస్వామ్యబద్ధంగా గెలవడం ముఖ్యమని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. తన అధికారాన్ని ఉపయోగించి వందల సంఖ్యలో ఏకగ్రీవాలు చేసుకోవడం ఆయనకు పెద్ద కష్టమేమీ కాదు. కానీ, ఓటర్లకు వారి ఓటు హక్కును గౌరవించే అవకాశం కల్పించడం ద్వారా ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంచుతున్నారు. ప్రజలు ఓట్లేస్తేనే రాజకీయం అనే సూత్రాన్ని నమ్ముతూ, ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అక్రమాలకు చోటు లేకుండా పారదర్శకంగా నిర్వహిస్తున్నారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు ఇప్పుడు అభివృద్ధి , ప్రజా సేవపై చర్చకు వేదికయ్యాయి తప్ప, లాఠీలు, బెదిరింపులకు కాదు. బీఆర్ఎస్ నేతలు రేవంత్ రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నప్పటికీ, ఆయన మాత్రం క్షేత్రస్థాయిలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఈ ఎన్నికల సరళి భవిష్యత్తులో తెలంగాణ రాజకీయాలకు ఒక దిక్సూచిగా మారనుంది. ఇది తెలంగాణ ప్రజాస్వామ్యం బలోపేతానికి ఉపయోగపడుతుంది.

# అల్విన్ కాలనీ డివిజన్ సమస్యలపై పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని అల్విన్ కాలనీ డివిజన్ శంషిగూడ, ఛత్రపతి శివాజీ నగర్, అనసూయమ్మ మహంకాళినగర్, ఇంద్రహిల్స్, మహంకాళి నగర్, కాలనీలలోని పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులపై డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎమ్.సి అధికారులు కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించారు.
ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పర్యటించిన కాలనీలలో కొంతమేర డ్రైనేజీ మరియు సీసీ రోడ్లకు సంబందించిన పెండింగ్ వర్క్స్ ఉన్నాయని, వాటిని శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి శాంక్షన్ చేయించి అతి త్వరలో నిర్మాణ పనులు మొదలుపెడతామని హామీ ఇచ్చారు. కాలనీలలో కొన్నిచోట్ల డామేజ్ అయిన మ్యాన్ హోల్ మూతలను వెంటనే మార్చి



కొత్తవి అమర్చాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు. కాలనీలలో స్ట్రీట్ లైట్స్, డ్రైనేజీ ఓవర్ ఫ్లో, పారిశుధ్యానికి సంబంధించి సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు కార్పొరేటర్ కి వివరించగా కార్పొరేటర్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి కాలనీ వాసులు తెలియచేసిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. డివిజన్ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, దశల వారిగా అభివృద్ధి పనులు చేపడుతామని, కాలనీలో పెండింగ్లో ఉండి అసంపూర్తిగా మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, శివరాజ్ గౌడ్, గోపాల్, వెంకట్ నాయక్, అంజయ్య యాదవ్, ఎం.శ్రీనివాస్, నిరంజన్, లాలన్, యాదవ్, లింగం, సుధాకర్, సత్తయ్య, రమేష్, రాజు, శ్యామ్, లక్ష్మి, జి.ఎచ్.ఎమ్.సి అధికారులు ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, యు బి డి నాగరాణి, ఎంటమాలజీ సూపర్వైజర్ డి.నరసింహులు, వాటర్ వర్క్స్ సూపర్వైజర్లు శ్రీనివాస్, శివ, స్ట్రీట్ లైట్స్ సూపర్వైజర్ నరేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ని గెలిపించండి అభివృద్ధికి తోడ్పడండి నీలం మధు

» ప్రచారం ప్రారంభించిన నీలం మధు, కాట శ్రీనివాస్ గౌడ్..
» ఇంద్రేశం మున్సిపాలిటీ లో కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ప్రచారం...
» అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని వినతి...
» కాంగ్రెస్ లో చేరిన పలు పార్టీల నాయకులు..

**భారతీయ వెలుగు పటాన్ చెరువు ప్రతినిధి**
మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్, పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ లు కలిసి కాంగ్రెస్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.
గురువారం ఇంద్రేశం మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఇద్దరు నేతలు కలిసి ప్రచారంలో పాల్గొన్నారు.



మున్సిపాలిటీ పరిదిలో వార్డు నంబర్ 15 బచ్చుగుడా లో కాంగ్రెస్ అభ్యర్థి సరితను గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన ఆరు గ్యారెంటీలు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. పటాన్ చెరు ప్రాంత అభివృద్ధి కి కాంగ్రెస్ ప్రత్యేక ప్రణాళిక తో ముందుకు సాగుతుందని తెలిపారు. ఇప్పటికే ఇంద్రేశం మున్సిపాలిటీకి రూ.15 కోట్ల ప్రత్యేక నిధులను అందించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని, ఆ నిధులతో ప్రజల మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తూ పనులు ప్రారంభిస్తామని వివరించారు.



అధికారంలో ఉన్న పార్టీ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యమని ప్రజలంతా విజ్ఞతతో ఆలోచించి చెయ్యి గుర్తు పై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.
ఈ సందర్భంగా పలు పార్టీల నేతలు కరుణాకర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, కిష్ట రెడ్డి, వెంకట్ రెడ్డి, 40 మంది తదితరులు కాంగ్రెస్ లో చేరారు. వారికి నీలం మధు, కాట శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# గంగారం 16వ వార్డులో పుష్పలత శ్రీకాంత్ ప్రచార హోరు

- జఏర్ కండిషనర్ గుర్తుకు పెరుగుతున్న మద్దతు
- అధికార, ప్రతిపక్షాల గుండే దడ

**భారతీయ వెలుగు: చీఫ్ బ్యూరో వికారాబాద్, ఫిబ్రవరి:5,**
వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గంగారం 16వ వార్డులో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న మున్నూరు పుష్పలత శ్రీకాంత్ తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. వార్డులోని ప్రతి ఇంటినీ సందర్శిస్తూ, ప్రజల ఆశీస్సులు కోరుతూ



ఆమె ముందుకు సాగుతున్నారు. వార్డులోని ప్రతి గల్లీలో తిరుగుతూ తమ గుర్తు ఏర్ కండిషనర్ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పుష్పలత శ్రీకాంత్ దంపతులు అభ్యర్థిస్తున్నారు. శ్రీకాంత్ వార్డు ప్రజలతో ఉన్న పాత పరిచయాలు, ఆయన అనుచరుల స్నేహపూర్వక సంబంధాలు ప్రచారానికి ప్లస్ పాయింట్‌గా మారాయి. వెళ్ళిన ప్రతిచోటా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.పార్టీ రాజకీయాల తో సంబంధం లేకుండా, వ్యక్తిగత వ్యక్తిత్వం సేవా దృక్పథాన్ని చూసి తమ ఓటు పుష్పలత శ్రీకాంత్ కే వేస్తామని ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. వార్డులో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించి, గంగారం 16వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని అభ్యర్థి దంపతులు ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజల నుండి వస్తున్న విశేష స్పందనను చూసి, తమ విజయం పై వారు ధీమా వ్యక్తంచేశారు. అధికార, ప్రతిపక్ష అభ్యర్థులకు ఓటమి బయయం పట్టుకుందని పలువురు వార్డు సభ్యులు తెలిపారు.

# చేవెళ్ల మున్సిపాలిటీలో బీజేపీ ఎన్నికల ప్రచారం...

- రాజస్థాన్ రాజ్యసభ సభ్యురాలు రేఖ శర్మతో కలిసి ప్రచారంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**





రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన రాజ్యసభ సభ్యురాలు, తెలంగాణ మున్సిపల్ ఎన్నికల బీజేపీ ఇంచార్జ్ రేఖ శర్మ చేవెళ్ల మున్సిపాలిటిని గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా చేవెళ్ల మున్సిపాలిటీ ఎన్నికల బీజేపీ ఇంచార్జ్ (ప్రబారి), బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, రేఖ శర్మతో కలిసి ఎన్నికల బరిలో ఉన్న బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులందరినీ కలుసుకొని చేవెళ్ల మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.అనంతరం మున్సిపాలిటీలో కొనసాగుతున్న ఎన్నికల ప్రచారం పరిస్థితులపై, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించి ఎన్నికల వ్యూహాలపై చర్చించారు.ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ఈసారి చేవెళ్ల మున్సిపాలిటీలో బీజేపీ విజయం సాధించడం ఖాయమని మున్సిపాలిటీని బీజేపీ ఖాతాలో వేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల బీజేపీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే కేఎస్. రత్నం, చేవెళ్ల సీనియర్ నాయకులు వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ, మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు పాండురంగారెడ్డి, అధ్యక్షులు అనంత్ రెడ్డి, బిజెపి యువ నాయకులు వైభవ్ రెడ్డి,బిజెపి వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థులు స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

భారతీయ వెలుగు

శుక్రవారం ఫిబ్రవరి 6, 2026

# దేశీయ సంపదను పెంపొందించే లక్ష్యం తో కేంద్ర బడ్జెట్: ఎమ్మెల్యే నల్లమిల్లి

» ఆంధ్రప్రదేశ్ కి అత్యంత ఉపయోగపడే సెమీ కండక్టర్స్ కి 40 వేల కోట్లు



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**
స్వయం ఉత్పాదక రంగాన్ని ప్రోత్సహించి దేశీయ సంపదను పెంపొందించే లక్ష్యంతో కేంద్ర బడ్జెట్ రూపొందించడం జరిగిందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.గురువారం కాకినాడలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ వరుసగా తొమ్మిదో బడ్జెట్ ప్రవేశపెట్టి చరిత్ర సృష్టించిన నిర్మలా సీతారామన్ కు అభినందనలు తెలిపారు. డోనాల్డ్ ట్రంప్ తీసుకున్న కొన్ని నిర్ణయాలతో ఐటీ రంగం ఒక అనిచ్చితికి గురైందని గడచిన 20 ఏళ్లుగా మనకు ఒక సుస్థిర స్థానంలో ఆదాయాన్ని సమకూర్చున్న ఐటీ రంగం గందరగోళానికి గురి కావడం, యుఎస్ తో హెచ్ 1 బి సమస్యలు రావడం దానివల్ల ఉత్పాదక రంగంలో కూడా వృద్ధి తగ్గడం జరిగిందని నెక్స్ట్ జనరేషన్ జీఎస్టీ విధానాన్ని తీసుకురావడం వల్ల కూడా ఆదాయం తగ్గిందని ఎమ్మెల్యే తెలిపారు. ఇన్కమ్ టాక్స్ నుండి రూ. 1.26 లక్షల కోట్ల వసూలు తగ్గాయని,జీఎస్టీ స్లాబ్ ల తగ్గింపుతో 1.31 లక్షల కోట్ల ఆదాయం తగ్గిందని ఎమ్మెల్యే నల్లమిల్లి వివరించారు.టెక్స్టైల్స్, బయో ఫార్మా, సెమీ కండక్టర్, ఎలక్ట్రానిక్స్, కంటైనర్స్, కెమికల్ ఇండస్ట్రీ వీటికి పెద్ద ఎత్తున ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు.లెదర్ ప్రొడక్ట్స్ సముద్ర ఉత్పత్తులు రంగాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా యూరోపియన్ యూనియన్ తో మనం స్వేచ్ఛగా వాణిజ్యం చేసుకునేందుకు వీలు కల్పించారని చెప్పారు.ఆంధ్రప్రదేశ్ కి అత్యంత ఉపయోగపడే సెమీ కండక్టర్స్ కి 40 వేల కోట్ల రూపాయలతో కార్యక్రమాన్ని చేపట్టి చైనా,అమెరికా పైన ఆధారపడడాన్ని తగ్గించాలి అనే ఉద్దేశంతో సెమీ కండక్టర్ 2.0 బడ్జెట్లో ప్రవేశపెట్టారని తెలిపారు.
అరుదైన ఖనిజ సంపదను వెలికి తీయడం ద్వారా చైనా పైన ఆధారపడడం తగ్గించుకోవాలి అనే ఉద్దేశంతో లిథియం, ఓయాన్ సెల్స్ లకు ట్యాక్స్ మినహాయింపు ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు.2026-27 బడ్జెట్ 53.47 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.
రక్షణ రంగాన్ని బలోపేతం చేయడం కోసం బడ్జెట్లో 2.55 లక్షల కోట్లు,లాజిస్టిక్ హబ్ గా భారతదేశాన్ని తయారు చేయడం కోసం రవాణా రంగానికి 5.98 లక్షల కోట్లు కేటాయించారని ఎమ్మెల్యే నల్లమిల్లి చెప్పారు. అందులో హైవేస్ అభివృద్ధి కోసం 1.87 లక్షల కోట్లు, రైల్వే స్ కోసం 2.81 లక్షల కోట్లు కేటాయించారని చెప్పారు.అగ్రికల్చర్ సెక్టార్ కి 1.63 లక్షల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు ఒక యూరియాకే బస్తాకు రెండు వేల రూపాయల సబ్సిడీని కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని యూరియా సబ్సిడీ కోసమే 1.17 లక్షల కోట్లు కేటాయించారని నాన్ యూరియా ఫెర్టిలైజర్స్ కోసం 54 లక్షల కోట్లు కేటాయించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన లో గ్రామీణ ప్రాంత రోడ్ల అభివృద్ధి కోసం 19 వేల కోట్లు కేటాయించారని నల్లమిల్లి తెలిపారు.ఆర్థిక సంఘం నుండి స్థానిక సంస్థలకు అందించడం కోసం 55 వేల కోట్లు,ఎనర్జీ సెక్టార్ గతంలో ఎన్నడూ లేనివిధంగా 1.09 లక్షల కోట్లు కేటాయించారని నల్లమిల్లి వివరించారు.అందులో గ్రీన్ ఎనర్జీకి 32 వేల కోట్లు పి ఎం సూర్య ఘర్ యోజన కోసం 22 వేల కోట్లు కేటాయించడం జరిగిందని అన్నారు.ప్రాచీన వైద్యాన్ని ప్రోత్సహించడం కోసం ఆయుష్ పథకంలో 4408 కోట్లు కేటాయించడం జరిగిందని అన్నారు.17 రకాల క్యాన్సర్ మెడిసిన్స్ పై టాక్స్ మినహాయింపు ఇవ్వడం జరిగిందని చెప్పారు. మ్యానుఫ్యాక్చరింగ్ రంగాన్ని బూస్ట్ చేయడం కోసం ఐటీ వినహాయింపు ఐదేళ్లపాటు ఇవ్వడం జరిగిందని అన్నారు. వ్యవసాయానికి సంబంధించి కొబ్బరి జీడి కోకో రంగానికి ప్రోత్సాహకాలు ఇచ్చారని, సెమీ కండక్టర్స్ కి కేటాయించిన 40 వేల కోట్లలో అగ్ర భాగం ఆంధ్ర ప్రదేశ్ కి దక్కనుందని అన్నారు.అరకు వ్యాలీని గ్లోబల్ వైడ్ ఎకో ఫ్రెండ్లీ పర్వత ప్రాంతంగా గుర్తించారని దానివల్ల అరకు పెద్ద ఎత్తున అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని ఎమ్మెల్యే నల్లమిల్లి తెలిపారు. పులికాట్ సరస్సుని ప్రోత్సహించాలని నిర్ణయించిందని పోలవరానికి 3,200 కోట్లు, అమరావతి 1,500 కోట్లు ప్రొవిజన్ పెట్టడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు.ఈ సమావేశంలో కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు,కాకినాడ జిల్లా బిజెపి నేతలు పాల్గొన్నారు.

# వడ్డెరులంతా మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలి

**– అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ మంజాల**



భారతీయ వెలుగు,హైదరాబాద్, ఫిబ్రవరి 05: వడ్డెర సామాజికవర్గానికి సంక్షేమ పథకాల అమలు, వడ్డెర ఫెడరేషన్ సంఘాలకు, కాంట్రాక్టర్లకు ప్రభుత్వ పరంగా లబ్ధి చేకూరే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేస్తున్న ముమ్మర ప్రయత్నాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ మంజాల విజ్ఞప్తి చేసారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో గురువారం జరిగిన విలేఖరుల సమావేశంలో సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు రాపెన్ గిరిబాబు తోకలసి రమేష్ మంజాల మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వడ్డెరులకు తీవ్ర అన్యాయం జరిగిందని, వడ్డెరులకు సంక్షేమ పథకాలు అమలు చేయకుండా వారి మనోభావాలు దెబ్బ తీసారని ఆవేదన వ్యక్తం చేసారు. అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు వేముల లక్ష్మణ్, జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్ వడ్డెరుల సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, మొత్తం సమస్యలన్నీ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతోపాటు స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న గారి జయంతిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా జరిపించిందని తెలిపారు. విద్య, ఉద్యోగాలు, రాజకీయాలలో సామాజిక న్యాయం కోసం బీసీ గ్రూప్ లో ఉన్న వడ్డెరులను ఎస్టీ గ్రూప్ లో చేర్చాల్లన్న దృఢ నిశ్చయంతో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈ మున్సిపాలిటీ ఎన్నికలలో బలపరచి వలసిన అవసరముందని, వడ్డెరులంతా సంఘటితమై కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అలాగే హైదరాబాద్, ఖమ్మం, వరంగల్, నల్గొండ తదితర మున్సిపల్ కార్పొరేషన్ లకు జరగబోయే ఎన్నికల్లో రాజకీయంగా వెనుకబడి ఉన్న వడ్డెరులకు కాంగ్రెస్ పార్టీ న్యాయబద్ధమైన వాటా ఇవ్వాలని కోరారు. సంఘాన్ని రాష్ట్ర స్థాయిలో పటిష్టం చేసేందుకు త్వరలో అన్ని జిల్లాలు పర్యటించి, వడ్డెరులను జాగృతి పరిచే సమావేశాలు నిర్వహిస్తామని రమేష్ మంజాల వెల్లడించారు.

# కూకట్పల్లి కోర్టులో విధులను బహిష్కరించిన న్యాయవాదులు...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
చేవెళ్లలో న్యాయవాది స్వప్న పై హత్యా యత్నాన్ని నిరసిస్తూ కూకట్పల్లి కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు విధులను బహిష్కరించి న్యాయవాదుల నిరసన గురువారం నిరసన చేపట్టారు. పౌరుల హక్కుల కోసం పోరాడుతున్న న్యాయవాదులకు రక్షణ లేకుండా పోతుందని కూకట్పల్లి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి .గోవర్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తోనే న్యాయవాదులకు రక్షణ కలుగుతుందని, లేకపోతే ఇలాంటి సంఘటనలు మళ్ళీ మళ్ళీ పురావృతం అవుతూనే ఉంటాయని అన్నారు. అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అనేది కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో చట్టం చేయాల్సి ఉంటుందని , అందుకోసం రాజకీయ పార్టీలు పాలకులపై ఒత్తిడి తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది , బార్ కౌన్సిల్ కంటెస్టెడె సభ్యులు షేక్ జాకీర్ హుస్సేన్, కూకట్పల్లి కోర్టు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యక్షులు భీమయ్య, సహాయ కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, కోశాధికారి షరీఫ్, మహిళా న్యాయవాద ప్రతినిధులు బివిఎన్ లత,సుశీల లావణ్య, అఖిలా రావు, అర్చన, వినోద లతో పాటు సీనియర్ న్యాయవాదులు పాల్గొని అడ్వకేట్ రక్షణ చట్టం యొక్క ఆవశ్యకతను వివరించారు.

# నా ఓటు నచ్చిన పార్టీకి - వ్యక్తి గత స్వార్థ పరులకు వేయము

**– ఓటు ఆయుధం..! రాజకీయ ఆటలకు కళ్లెం.!**
**– పార్టీ, వ్యక్తులు నచ్చకపోతే నోటా ఓటర్ల కోసం సిద్ధంగా ఉంది**





**భారతీయ వెలుగు : చీఫ్ బ్యూరో, వికారాబాద్, ఫిబ్రవరి:5,**
నాకు ఓటు హక్కు భారత రాజ్యాంగం ప్రతి పౌరుడి చేతికి ఇచ్చిన వజ్రాయుధం...అన్ని ప్రాణుల జీవితాలు నూరేళ్లు బ్రతకడానికి దేవుడు ఆశీర్వాదం కల్పిస్తాడు. కానీ రాజకీయ నాయకుల ఐదు ఏండ్ల పదవి జీవితాన్ని మాత్రం ఓటర్లు పెట్టె బిక్షగానే భావించాలి. ప్రజల అభిప్రాయాలకు వ్యతిరేకంగా వెళ్లే నాయకుడు ఓడిపోవడం కాయమని పలువురు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఎన్నికల వేళ రాజకీయ చదరంగాన్ని కొందరు వ్యక్తులు ప్రారంభించారు. అధికారం అడ్డం పెట్టుకొని ఒకరు, డబ్బు ధర్పం తో మరొకరు.ప్రతిపక్ష పార్టీ నుంచి బీఫామ్ పొందిన అభ్యర్థిని అధికార పార్టీ కాంగ్రెస్లో చేర్చుకోవడంపై పట్టణంలో రాజకీయ దుమారం రేగుతోంది. ప్రజాస్వామ్యంలో ఓటు బలంతో గెలవాల్సిన రాజకీయ పార్టీలు, అధికార బలం ప్రదర్శిస్తున్నా రంటూ ఓటర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు ఎన్నిక రాజకీయ సంచలనం సృష్టిస్తోంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కూతురు అనన్య బరిలో నిలవగా, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ఆనంద్ కు బీఫామ్ ఇచ్చి పోటీకి దించారు. ఎన్నికల ప్రచారం ఉద్ధృతంగా సాగుతున్న సమయంలో బుధవారం ఆనంద్ను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవడం రాజకీయ వర్గాలతో పాటు సామాన్య ఓటర్లలో తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ పరిణామం పై కాలనీవాసులు, ఓటర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు స్వేచ్ఛా యుతంగా, నిష్పక్షపాతంగా జరగాల్సిన అవసరం ఉందని, కానీ డబ్బు, అధికార బలంతో ప్రతిపక్ష అభ్యర్థులను ఆకర్షించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఓటర్లు అభిప్రాయ పడుతున్నారు. ఇలాంటి రాజకీయ మార్పులు ఓటర్ల నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయని స్థానికులు విమర్శిస్తున్నారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా స్పందించారు. ఎన్నికల వేళ అభ్యర్థులను ప్రలోభ పెట్టి పార్టీలో చేర్చుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆరోపించారు. అధికార పార్టీ తమ రాజకీయ ప్రభావాన్ని ఉపయోగించి ఎన్నికల
ఫలితాలను ప్రభావితం చేయాలని చూస్తోందని పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు వాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ నేతలు మాత్రం దీనిని వ్యక్తిగత నిర్ణయంగా పేర్కొన్నారు. అభివృద్ధి దిశగా పని చేయాలనే ఉద్దేశంతోనే ఆనంద్ కాంగ్రెస్ పార్టీలో చేరారని స్పష్టం చేశారు.
ఈ అంశంపై ఎన్నికల అధికారుల ను వివరణ కోరగా, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎలాంటి అక్రమాలు జరగకుండా ఎన్నికలు సజావుగా నిర్వహించడమే తమ ప్రధాన బాధ్యతని తెలిపారు. అభ్యర్థుల పార్టీ మార్పులపై ఎన్నికల నిబంధనల ప్రకారం పరిశీలన జరుగుతుందని, అవసరమైతే విచారణ చేపడతామని వెల్లడించారు. ఓటర్లపై ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలు ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ రాజకీయ పరిణామాల నేపథ్యంలో వికారాబాద్ పట్టణంలోని17వ వార్డులో నోటాకు ఓటు వేయాలనే చర్చ బలంగా వినిపిస్తోంది. పార్టీ రాజకీయాలపై విసుగు చెందిన పలువురు ఓటర్లు నోటాకు ఓటు వేయడం ద్వారా తమ నిరసనను తెలియజేస్తామని చెబుతున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి తమవంతు హెచ్చరిక అని ఓటర్లు వ్యాఖ్యానిస్తున్నారు. మొత్తంగా వికారాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో చోటు చేసుకున్న ఈ పరిణామాలు ఎన్నికల వాతావరణాన్ని మరింత వేడెక్కించాయి. ప్రజాస్వామ్యంపై ప్రజల నమ్మకాన్ని కాపాడాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలదేనని, చివరకు ఓటర్ల తీర్పు ఎటు వైపు మొగ్గు చూపుతుందో ఆసక్తిగా మారిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.
నా ఓటు నాకు నచ్చిన పార్టీకి వేస్తాను, వ్యక్తి గత స్వార్థ పరులకు వేయము అని అంటూ... అన్ని పార్టీల్లో ఆ పార్టీల సిద్ధాంతాలకు విరుద్ధంగా వ్యక్తిగత స్వార్థంకే ప్రాధాన్యతను ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నారు.నీతిమాలిన వ్యక్తులకు ఓటు ఆయుధం..!తోనే బుద్ధి చెపుతామని స్వార్థ రాజకీయ ఆటలకు కళ్లెం.! వేస్తామని పట్టణ ఓటర్లు షపథం చేస్తున్నారు. వంశ పర్యాపర రాజకీయాలకు పులిస్టాఫ్ పెడతారా..? అదే తంతు కొనసాగిస్తారా అనేది ఓటర్ల చేతిలోనే ఉంది. మార్పును చూడాలంటే ఫలితాలు వెలుబడాలి అప్పటివరకు వేచి చూడాల్సిందే నని పరిశీలకులు తెలిపారు.

# అనపర్తి వైపు పెద్ద పులి అంటూ సోషల్ మీడియాలో హల్చల్

**– భయాందోళనకు గురవుతున్న ప్రజలు**



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**
ఇటీవల రాజమహేంద్రవరం ప్రాంతంలో సంచరించిన పెద్ద పులి గురువారం అనపర్తి వైపు వచ్చే అవకాశం ఉందని సోషల్ మీడియాలో ఎక్కువగా వైరల్ కావడంతో ఇక్కడ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.జియ్యంపాలెం లో లేగ దూడ పై దాడి చేసి ముక్కల ముక్కలుగా కొరికి మాంసం తినడం జరిగిందని ఫోటో తో సహా సోషల్ మీడియాలో హల్చల్ చేస్తుండటంతో అనపర్తి ప్రాంత ప్రజలు భయానికి లోనవుతున్నాతారు.అయితే ఇది ఎంత వరకు వాస్తవమో పూర్తిగా తెలియదు.దీనికి సంబంధించి అధికారులు ఎటువంటి ప్రకటన చేయలేదు.

# మదీనాగూడ డివిజన్ నుండి పోటీ చేస్తా..

**- పి. జనార్దన్ గౌడ్...**



**భారతీయ వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:**
రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో నూతనంగా ఏర్పడిన మదీనాగూడ డివిజన్ నుండి తాను పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని పటాన్ చెరువు జనార్దన్ గౌడ్ , భారతీయ వెలుగు ప్రతినిధి తో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తన అన్న ఆంజనేయులు గౌడ్ రాజకీయ చైతన్యము, అనేక సేవలు చేయడంతో తాను ఆయన అడుగుజాడల్లో నడవాలని రాజకీయాల్లోకి అరంగెట్రం చేశానన్నారు. అప్పటినుండి రాజకీయాలంటే తనకు ఎంతో మక్కువ అని వెల్లడించారు ఆ తర్వాత తెలుగుదేశం పార్టీలో మువ్వ సత్యనారాయణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో కొంతకాలం పని చేశానని తెలిపారు. తెలుగుదేశం పార్టీ, టిఆర్ఎస్ ఎమ్మెల్యేగా పోటీ చేసిన ప్రస్తుత ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ విజయానికి మూడు పర్యాయలుగా తన విజయంలో వెన్నంటు ఉండి గెలిపించేందుకు తన వంతు కృషి చేశానని పేర్కొన్నారు. తరువాత తెలంగాణ ఉద్యమం లో క్రియాశీలకంగా పాల్గొన్నారు. టిఆర్ఎస్ పార్టీలో కార్యకర్తగా, నాయకునిగా , ఆఫీస్ పేట డివిజన్ ఉపాధ్యక్షులుగా పనిచేశానని వివరించారు. నేడు గ్రేటర్ హైదరాబాదులో 150 నుండి 300 డివిజన్లు పునర్విభజన కావడంతో మదీనాగూడ డివిజన్ ఏర్పడింది. కావున తన గ్రామం పేరుతో డివిజన్ ఏర్పడడం వల్ల కార్పొరేటర్ గా పోటీ చేసే అవకాశం వచ్చింది కావున గ్రామ ప్రజల, డివిజన్ ప్రజల సేవ చేసుకునే రుణం తనకు అవకాశం వచ్చిందని ఆశాభావం వ్యక్తం చేశారు. డివిజన్ ప్రజలు తమ గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తారని నమ్మకం తనకు ఉందని తెలిపారు.

# బిఆర్ఎస్‌లో ఉంటే కాంగ్రెస్‌కు ప్రచారమేంటి?

**– ఎమెల్యే బండ్ల తీరుపై బిఆర్ఎస్ శ్రేణుల విమర్శలు**

**భారతీయ వెలుగుంగద్వాల,ఫిబ్రవరి5**
అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించిన ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి బరితెగించారు. బీఆర్ఎస్ అనర్హత పిటిషన్ వేస్తే.. తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని, పార్టీ ఫిరాయించలేదని చెప్పుకున్న కృష్ణమోహన్‌రెడ్డి.. ఇప్పుడు కాంగ్రెస్ తరఫున ప్రచారం చేస్తున్నాడని స్థానిక బిఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. స్పీకర్ అనర్హత పిటిషన్‌ను కొట్టేయడంతో గద్వాల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ ప్రచారాన్ని భుజానికి ఎత్తుకుని తిరుగుతున్నారు.ఇవాళ మున్సిపాలిటీలో తిరుగుతూ కాంగ్రెస్ కరపత్రాలను ఓటర్లకు పంచుతున్నారు. కాంగ్రెస్ పార్టీకే ఓటేయమని ఓటర్లను అడుగుతున్నారు. నిన్న మొన్నటి వరకు అంటి ముట్టనట్లు ఉన్న బండ్ల ఇవాళ బరితెగించి హస్తం గుర్తు ఉన్న కరపత్రాలను బహిరంగంగా పంచడం చర్చనీయాంశంగా మారింది. స్పీకర్ ఇప్పుడైనా కళ్ళు తెరిచి ఫిరాయింపు ఎమ్మెల్యేపై బండ్లపై చర్య తీసుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులు డిమాండ్ చేస్తున్నాయి.

# ప్రజలకు సుపరిపాలన అందించడమే నా లక్ష్యం

- పేద వర్గాల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం
- పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు రాష్ట్ర ప్రభుత్వం చేయూత
- కల్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్షా 116 రూపాయల ఆర్థిక సహాయం






**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 5**
నియోజకవర్గంలో ఎలాంటి అవినీతి, అక్రమాలు లేకుండా ప్రజలకు సూపరిపాలన అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. గురువారం వేలేరు మండల కేంద్రంలోని రైతు వేదికలో ధర్మసాగర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వేలేరు మండలానికి సంబందించిన 26మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 26లక్షల 03వేల 016రూపాయల విలువగల చెక్కులను మరియు ధర్మసాగర్ మండలానికి సంబందించిన 69మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 69లక్షల 08వేల 004రూపాయల విలువగల చెక్కులను అలాగే కాజీపేట మండలం రాంపూర్ గ్రామానికి చెందిన 6గురు కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 06లక్షల 696 రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లు అవినీతి, అక్రమాలకు దూరంగా ఉంటూ గ్రామ అభివృద్ధి, గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికినా వంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఎన్నికప్పుడే రాజకీయాలు చేయాలని, ఎన్నికల తర్వాత అందరం కలిసి గ్రామ అభివృద్ధి కోసం పని చేయాలని అన్నారు. అనవసర విషయాల జోలికి వెళ్ళకూడదని అందరిని గౌరవిస్తూ స్నేహ పూర్వకంగా నడుచుకోవాలని పేర్కొన్నారు. పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు కళ్యాణ లక్ష్మి పథకం కొంత ఆర్థిక వెసులుబాటును కల్పిస్తున్నదని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదని అన్నారు. ఇంట్లో ఆడపిల్ల పెళ్లి చేయాలి అంటే తల్లిదండ్రులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, కానీ ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఒక లక్ష 116 రూపాయలు ఎంతో భరోసా ఇస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ రెండు సంవత్సరాల కాలంలో రైతు సంక్షేమపైన, మహిళా సంక్షేమం పైన ప్రత్యేకించి పేద వర్గాల సంక్షేమం పైన దృష్టి పెట్టి కొత్తగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. అందులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం ద్వారా ప్రతీ ఇంటికి 200యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ షాపుల ద్వారా పేద వర్గాలకు సన్నబియ్యాన్ని పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. వాస్తవంగా రాష్ట్ర ప్రభుత్వం పైన అప్పుల భారం ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి పేద వర్గాల సంక్షేమనికి, సంక్షేమ పథకాల అమలుకు పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. గత 15ఏళ్ళు ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి ఎం చేశాడో మనందరికి తెలుసని తెలిపారు. ఇక మన నియోజకవర్గానికి గొప్ప చరిత్ర ఉందని పనులు, పథకాలు, పదవులు అమ్ముకున్నారని ఆరోపించారు. ఆ చెడ్డ పేరును తొలగించి అవినీతి రహితమైన పాలన అందించెందుకు కృషి చేస్తున్నానని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో గాని, కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల విషయంలో గాని సీఎంఆర్ఎఫ్ విషయంలో గానీ ప్రభుత్వ పథకాల విషయంలో గాని ఎవరు కూడా ఒక్క రూపాయి వేరే వారికి ఇవ్వవలసిన అవసరం లేదని సూచించారు. మీకు రావలసిన ప్రభుత్వ పథకాలు మీ ఇంటికే వస్తాయి, మీ దగ్గరికి వస్తాయని తెలిపారు. అవినీతి అక్రమాలను తగ్గించి సుపరిపాలన అందిస్తూ ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో వేగంగా ముందుకు తీసుకుపోవాలనే ఆలోచనతోనే ముందుకు వెళు_న్నామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిలో, సంక్షేమ పథకాల అమలులో మీ అందరి సహకారం కావాలని, మీ అందరి భాగస్వామ్యం కూడా కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు కంచుకోట అనంత: షర్మిల

కాంగ్రెస్ పార్టీకి అనంతపురం జిల్లా దశాబ్దాల కాలం కంచుకోటగా ఉన్నిందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్ర కోసం ఆమె ఉమ్మడి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు దాదా గాంధీ ఆధ్వర్యంలో షర్మిలను ఘనంగా సన్మానించారు. తన యాత్రతో పార్టీకి పునర్వైభవం వస్తుందని అన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడం తనకు ఉత్తేజాన్ని ఇస్తోందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ రాస్ట ప్రధాన కార్యదర్శి సాకే శంకర్, నాయకులు గాజుల వాసు, రామ్‌చరణ్ యాదవ్, ప్రసాద్ రెడ్డి, నరసింహా రెడ్డి, కృష్ణ, మోదిన్ బాషా, షఫి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 ఉద్యోగులకు ఊరట

### సింగిల్ బెంచ్ తీర్పును రద్దు చేసిన ధర్మాసనం

**భారతీయ వెలుగు హైదరాబాద్,ఫిబ్రవరి 5 :**
గ్రూప్ 1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు ఊరట కల్పించింది. గ్రూప్ 1 నియామకాల వ్యవహారంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును రద్దు చేస్తూ చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు వెలువరించింది. గతంలో.. గ్రూప్ 1 నియామకాలపై విచారణ చేపట్టిన సింగిల్ బెంచ్ ధర్మాసనం.. జనరల్ ర్యాంకింగ్ లిస్టును రద్దు చేస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. అలాగే మెయిన్స్ పరీక్ష జవాబు పత్రాలను పునః మూల్యాంకనం చేయాలని నాడు న్యాయమూర్తి ఆదేశించారు. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ టీజీపీఎస్సీతో పాటు ఇప్పటికే ఎంపికైన అభ్యర్థులు హైకోర్టులో పిల్ వేశారు.
ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి.. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. తుది తీర్పునకు లోబడి గ్రూప్ 1 నియామకాలు చేపట్టవచ్చని ఇప్పటికే గతంలో ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. ఆ ఉత్తర్వుల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 562 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసింది.

## గ్రూప్-1 తీర్పుతో ఊరట అభ్యర్థులకు సిఎం అభినందన

**భారతీయ వెలుగు హైదరాబాద్,ఫిబ్రవరి 5 :**
గ్రూప్ -1 నియామకాల అంశంలో హైకోర్టు తీర్పుపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. గ్రూప్-1 నియామకాలపై హైకోర్టు తీర్పును హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామన్నారు. ఎందరు, ఎన్ని కుట్రలు పన్ని.. ఉద్యోగ నియామకాలను అడ్డుకోవాలని చూసినా.. వారి కుట్రలు, కుతంత్రాలను ఛేదించి న్యాయ పోరాటంలో విజయం సాధించామని తెలిపారు. న్యాయస్థానం తీర్పు నేపథ్యంలో 563 మంది గ్రూప్ -1 అభ్యర్థులకు అభినందనలు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తొలిసారి గ్రూప్ -1 అధికారులుగా మీరు నియమితులయ్యారు. ఇక రాష్ట్ర పునర్ నిర్మాణానికి పునరంకితం కావాలని పిలుపునిస్తున్నానని పేర్కొన్నారు. కాగా.. గ్రూప్ -1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఊరట లభించింది. గ్రూప్-1 నియామకాలపై హైకోర్టు బెంచ్ కీలక తీర్పు వెల్లడించింది. సింగిల్ జడ్జి తీర్పును రద్దు చేసింది సీజే ధర్మాసనం. గ్రూప్ 1 జనరల్ ర్యాంకింగ్ లిస్టును రద్దు చేస్తూ గతంలో సింగిల్ జడ్జి తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. మెయిన్స్ జవాబు పత్రాలు మళ్ళీ మూల్యాంకనం చేయాలని సింగిల్ జడ్జి ఆదేశాలు ఇచ్చారు. అయితే సింగిల్ జడ్జి ఆదేశాలపై టీజీపీఎస్సీ, ఎంపికైన అభ్యర్థులు అప్పీల్ చేశారు. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం ఈమేరకు తీర్పు వెలువరించింది. తుది తీర్పునకు లోబడి నియామకాలు చేపట్టవచ్చని గతంలో ఉత్తర్వులు ఇచ్చింది సీజే బెంచ్.. ఇప్పటికే 562 మందికి తెలంగాణ ప్రభుత్వం నియామక పత్రాలు అందజేసింది. ఈ తీర్పుపై సీఎం రేవంత్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

## రీల్స్ మోజులో బైక్ విన్యాసాలు

### - అదుపుతప్పి పడడంతో యువకుడు మృతి

**భారతీయ వెలుగు కడప,ఫిబ్రవరి 5 :**
రీల్స్ మోజులో పడి యువకుడు దుర్మరణం చెందాడు. ఈ ఘటన కడపలో చోటు చేసుకుంది. కడపకు చెందిన ముబారక్ వస్త్ర దుకాణంలో పనిచేస్తున్నాడు. గతరాత్రి అతడు తన స్నేహితుడితో ద్విచక్ర వాహనంపై రీల్స్ చేస్తూ దాదాపు మూడు కిలోమీటర్లు వెళ్లాడు. ద్విచక్ర వాహనాన్ని పైకి లేపుతూ విన్యాసాలు చేశారు. కొద్ది దూరం వెళ్లిన తర్వాత వాహనం అదుపు తప్పడంతో ఇద్దరూ కిందపడ్డారు. ఈ ఘటనలో ముబారక్ అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. కడప నగరంలో రీల్స్ మోజులో పడి చాలామంది బైక్‌లపై స్టంట్స్ చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. బైక్‌లపై విన్యాసాలు చేస్తూ స్థానికులను భయాందోళనకు గురి చేస్తున్నవారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పోగొట్టుకున్న బ్యాగ్‌ను దొరకబట్టిన పోలీసులు

### పోలీసులకు కృతజ్ఞతలు తెలిపిన మహిళ

కూకట్‌పల్లి ప్రభుత్వ కళాశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా విధులు నిర్వర్తిస్తున్న మహిళ జగద్గిరిగుట్ట పరిధిలోని గాంధీ హైట్స్ వద్ద స్కూటీపై ప్రయాణిస్తున్న సమయంలో ఆమె తన హ్యాండ్ బ్యాగును పోగొట్టుకున్నారు. బ్యాగులో మొబైల్ ఫోన్ ఉండడంతో ఎవరైనా యూపీఐ ద్వారా అకౌంట్‌లోని నగదు విత్ డ్రా చేస్తారేమో అని ఆందోళన చెందారు. ఇదే విషయమై ఆమె జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, వెంటనే స్పందించిన జగద్గిరిగుట్ట క్రైమ్ విభాగం పోలీసులు డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ పి. నరేందర్ రెడ్డి నేతృత్వంలో దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తక్కువ సమయంలోనే తన బ్యాగును గుర్తించి, బాధితురాలికి అప్పగించారు. అయితే బ్యాగ్ లోని మొబైల్ ఫోన్ తో సహా.. తన అకౌంట్‌లో నగదుతో పాటు ఇతర విలువైన వస్తువులన్నీ సురక్షితంగా ఉండటంతో ఆమె సంతోషం వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన జగద్గిరిగుట్ట పోలీసులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి








- 21 వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి నాగుల ప్రేమ్ సాయి
- జమ్మికుంట మునిసిపాలిటీ 21 వార్డు కౌన్సిలర్ అభ్యర్థి నాగుల ప్రేమ్ సాయి ఓటర్లకు విజ్ఞప్తి

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 5**
ఈనెల 11న జమ్మికుంట పట్టణంలో జరిగే మున్సిపల్ ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని జమ్మికుంట మున్సిపాలిటీ 21 వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ అభ్యర్థి నాగుల ప్రేమ్ సాయి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గురువారం మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాగుల ప్రేమ్ సాయి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో పర్యటించిన అభ్యర్థికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆప్యాయంగా పులకరిస్తూ.. కాంగ్రెస్ గెలుపు ఆవశ్యతను వివరిస్తూ.. ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి నాగుల ప్రేమ్ సాయి మీడియాతో మాట్లాడుతూ.. ప్రచారంలో భాగంగా నాగుల ప్రేమ్ సాయి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజాపక్ష పాలనపై వివరించారు. మున్సిపాలిటీ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, తాగునీరు, రహదారులు, పారిశుద్యం, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు.
ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 'చేతి" గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి







- 17వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పొన్నం స్వరూప-రాజయ్య, నేతలు, మహిళా నాయకురాళ్లు

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 5**
స్టేషన్ఘన్పూర్ పట్టణంలో ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో 'చేతి" గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి పొన్నం స్వరూప-రాజయ్య 17వ వార్డు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గురువారం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 17వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పొన్నం స్వరూప-రాజయ్య విస్తృతంగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి ప్రణాళికలను వివరించారు. ఈ సందర్భంగా అప్యాయంగా పులకరిస్తూ గెలుపు ఆవిష్యతను గడపగడపకు నేతలతో కలిసి వెళ్లి కాంగ్రెస్ పార్టీ 'చేతి" గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ.. ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి పొన్నం స్వరూప-రాజయ్య మాట్లాడుతూ.. 17వ వార్డు అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, త్రాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్యం వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండే కౌన్సిలర్‌గా పనిచేస్తూ, ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరుతూ, ప్రజల మద్దతుతో భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన ప్రచారానికి వార్డు ప్రజల నుంచి సానుకూల స్పందన లభించిందని, పలువురు స్థానికులు మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు, ఆయా కాలనీవాసులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల పవిత్రతను దెబ్బతీసే కుట్ర

- వైకాపా పాలనలో ఓ పథకం ప్రకారం దాడి
- శ్రీవారికి అపచారం అంటగట్టే కుట్రలు
- తప్పుచేసిన వైకాపా ఎదురుదాడికి దిగుతోంది
- కనీస పాశ్చాత్తాపంల లేకుండా విమర్శలు
- కల్తీ నెయ్యి వినియోగంపై ఏకసభ్య కమిషన్
- అన్ని వివరాలను కమిటీ ముందుంచుతాం
- దేవుడి పవిత్రతను దెబ్బతీయాలనుకున్న వారిని వదలబోం
- మీడియా సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ

**భారతీయ వెలుగు అమరావతి,ఫిబ్రవరి 5**
తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగ వ్యవహారంపై ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ కమిటీ ఎదుట అన్ని నివేదికలు ఉంచుతామని తెలిపారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసే మహాకుట్రకు వైకాపా పాల్పడిందన్నారు. తిరుమల శ్రీవారి ప్రతిష్టను దెబ్బతీసేలా కార్యక్రమాలకు పాల్పడ్డారని మండిపడ్డారు.
గురువారం రాజధాని అమరావతిలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, బిజెపి అధ్యక్షుడు మాధవ్ తదితరులతో కలసి సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. లడ్డూ వ్యవహారంలో చర్యలు తీసుకోవాలని ఇప్పటికే సీబీఐ నివేదిక ఇచ్చిందన్నారు. ఈ విషయంలో తప్పుచేసిన వారిని వదిలే ప్రసక్తే లేదని ఆయన కుండబద్దలు కొట్టారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ తప్పులు చేసి.. తమపై ఆరోపణలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. దుర్మార్గాలు చేసి తిరిగి తమపై ఎదురుదాడి చేస్తున్నారని వైసీపీ నేతల తీరును ఈ సందర్భంగా ఏపీ సీఎం ఎండగట్టారు. వైసీపీ పాలనలో ఐదేళ్ల పాటు.. భక్తులు తిరుమలకు రావాలంటేనే అనుమానించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వైసీపీ వాళ్లు.. తనతోనే కాకుండా దేవుడితోనూ పెట్టుకున్నారని తెలిపారు. వైఎస్ జగన్ అన్యమతస్థుడు కావచ్చు.. కానీ డిక్లరేషన్ ఇచ్చి ఆయన దర్శనం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. శ్రీవారిపై జగన్‌కు నమ్మకం ఉంటే డిక్లరేషన్ ఎందుకు ఇవ్వలేదంటూ ప్రశ్నించారు. దేవుడి పవిత్రత దెబ్బతీసేందుకే లడ్డూలో రసాయనాలు కలిపారని విమర్శించారు. రసాయనాలు కలిపారని సీబీఐ ఛార్జ్‌షీట్‌లో ఉందని స్పష్టం చేశారు. ఈ మహాపాపంపై వైసీపీ నేతలు క్షమాపణలు చెప్పారా? అని సీఎం ప్రశ్నించారు. ఈ మహాపాపంపై ప్రతి ఒక్కరూ చర్చించాలన్నారు. మాపైనే ఎదురుదాడి చేస్తారా? మీకు ఈ ధైర్యం ఎవరిచ్చారు?' అంటూ వైసీపీ నేతలను సీఎం చంద్రబాబు సూటిగా ప్రశ్నించారు. 'పరకామణి కేసును సెటిల్‌మెంట్ చేసి సమర్థిస్తారా?' అని వైసీపీ అగ్రనేతల వైఖరిని చంద్రబాబు తప్పుబట్టారు. అలాగే దొంగతనం చేసిన వారిని సమర్థిస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది వేంకటేశ్వర స్వామిపై దాడేనని ఆయన అభివర్ణించారు. 'మహా పాపం చేశారు.. క్షమాపణలు చెప్పాలి' అంటూ వైసీపీ నేతలను డిమాండ్ చేశారు. తప్పు చేసినవారికి దేవుడు ఎలాంటి శిక్ష వేస్తాడో మీరే చూస్తారన్నారు ముఖ్యమంత్రి. దేవుడి పవిత్రతను దెబ్బతీయాలనుకునే వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. దోషులను కచ్చితంగా శిక్షిస్తామన్నారు. దేవుడి పవిత్రతను కాపాడలేనంత అసమర్థులం కాదన్న చంద్రబాబు.. కూటమి నేతలు ఎక్కడైనా బూతులు మాట్లాడారా? అని ప్రశ్నించారు. ఇప్పటికీ వైసీపీ నేతలు బూతులు మాట్లాడుతూనే ఉన్నారంటూ మండిపడ్డారు. ఇక.. తిరుమలలో ఇటీవల కొన్ని అపచారాలు జరిగాయని చంద్రబాబు అన్నారు. లడ్డూ కల్తీ ప్రజల మనోభావాలకు సంబంధించిన అంశమని
పేర్కొన్నారు. 2003లో తనపై హత్యాయత్నం జరిగితే శ్రీవారే కాపాడారని.. అలాగే గతంలో ఏడుకొండలు కాదు.. రెండు కొండలని మాట్లాడారని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేసుకున్నారు. వైసీపీ పాలనలో వారి ప్రవర్తన పరాకాష్ఠకు చేరిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామతీర్థంలో రాముడి తల తీసేశారని.. ప్రశ్నిస్తే తనపై కేసు పెట్టారని చెప్పారు. అంతర్వేది, దుర్గగుడిలో దుర్మార్గాలపై చర్యలు తీసుకోలేదని వివరించారు. మరోవైపు 2022లో రిపోర్ట్‌లో కల్తీ జరుగుతోందంటే.. ఆ నివేదికను కావాలనే తొక్కి పెట్టారని ముఖ్యమంత్రి చెప్పారు. తాను సీఎం కాగానే తిరుమల తిరుపతి దేవస్థానం ప్రక్షాళన ప్రారంభించానని వివరించారు. నెయ్యిలో పొరపాట్లు జరుగుతున్నాయని శాంపిల్స్ నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డుకి పంపామన్నారు. వైసీపీ తప్పుచేసి తిరిగి మమ్మల్నే క్షమాపణలు చెప్పమంటున్నారని పేర్కొన్నారు. బూతులు తిడితే నోరుమూసుకుని కూర్చోవాలంటున్నారంటూ వైసీపీ నేతలు వ్యవహరిస్తున్న తీరును ఈ సందర్భంగా చంద్రబాబు వివరించారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపానేతలు బుకాయిస్తే వాస్తవాలు మారతాయా అని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. దౌర్జన్యం, రౌడీయిజం చేస్తే సహించబోనని చెప్పారు. దేవుడితో పెట్టుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. తిరుమల పవిత్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తప్పుచేసి దాని నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు మాపై వైకాపా నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు. బూతులు తిట్టినా మేం భరించాలా? దోషులను అన్ని విధాలుగా శిక్షిస్తాం. ఈ వ్యవహారంలో చర్యలు తీసుకోవాలని సీబీఐ మాకు ఓ నివేదిక పంపింది. ఏక సభ్య కమిషన్ వేసి అన్నీ పరిశీలిస్తాం. అవసరమైతే కోర్టులో కూడా అదనపు సమాచారం చేరుస్తాం. ఇది ప్రజల మనోభావాలకు సంబంధించిన అంశం. ఇంతవరకు చరిత్రలో వెంకన్నస్వామి జోలికి ఎవరూ రాలేదు. దేవుడికి అపచారం జరిగినప్పుడు ముక్తకంఠంతో ఖండించాల్సిన బాధ్యత మనపై ఉంది. అపవిత్రం జరిగినప్పుడు భగవంతుడే ప్రజలను సమాయత్తం చేస్తారు.

# స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ ఎన్నికల్లో డా. కడియం కావ్య విస్తృత ప్రచారం

- స్టేషన్ ఘనపూర్‌కు మున్సిపాలిటీ రావడంతో అభివృద్ధి మహర్దశ ప్రారంభమైంది
- 50 కోట్ల నిధులు అవినీతిపరుల చేతుల్లో ఉండాలా... లేక అభివృద్ధి చేసే నాయకుల చేతుల్లో ఉండాలా... అనేది ప్రజలే నిర్ణయించుకోవాలి
- గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం స్టేషన్ ఘనపూర్ పట్టణ అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతోంది
- మున్సిపాలిటీ పరిధిలో మరో 500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు రాబోతున్నాయి
- ఓటును ఆయుధంగా చేసుకుని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి, మన అభివృద్ధిని మనమే ముందుకు తీసుకెళ్లాలి
- స్టేషన్ ఘనపూర్ నా పుట్టినిల్లు, ఈ నియోజకవర్గ అభివృద్ధి నా బాధ్యత
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చేసుకుందాం
- వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య





**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 5**
స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రం చాగల్ పరిధిలోని 6,7,8,9 వార్డులలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు ఇంటింటికి విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రజల గడప గడపకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ, ప్రతి కుటుంబాన్ని ఆప్యాయంగా పలకరిస్తూ ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. స్టేషన్ ఘనపూర్‌కు మున్సిపాలిటీ రావడంతో అభివృద్ధి మహర్దశ ప్రారంభమైందని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎన్నికైన తరువాతనే స్టేషన్ ఘనపూర్‌కు మున్సిపాలిటీ సాధ్యమైందని గుర్తు చేశారు. మున్సిపాలిటీ ఏర్పడిన వెంటనే 50 కోట్ల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు ప్రారంభించారని తెలిపారు. ఈ 50 కోట్ల నిధులు అవినీతిపరుల చేతుల్లో ఉండాలా... లేక అభివృద్ధి చేసే నాయకుల చేతుల్లో ఉండాలా... అనేది ప్రజలే నిర్ణయించు కోవాలని అన్నారు. గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం స్టేషన్ ఘనపూర్ పట్టణ అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, విద్యుత్ వంటి మౌలిక వసతుల విషయంలో ప్రజలను మోసం చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఆరోపించారు. గత పాలకులు అవినీతి, ఆక్రమణలు, బెదిరింపులు, భూకబ్జాలతో పాలన సాగించారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతోందని తెలిపారు. రైతులు, మహిళలు, కార్మికులు, పేద వర్గాల కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వంగా కాంగ్రెస్ పనిచేస్తోందని అన్నారు. స్టేషన్ ఘనపూర్ అభివృద్ధినే తన ధ్యేయంగా చేసుకుని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పనిచేస్తున్నారని, వారి నాయకత్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ఇప్పటి వరకు రూ.1400 కోట్ల నిధులు తీసుకొచ్చి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు.
తాను తన ఎంపీ నిధుల నుంచి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి రూ.3 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. మున్సిపాలిటీ పరిధిలో మరో 500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వార్డు అభ్యర్థులకు స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, పేద, మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చిన అభ్యర్థులని చెప్పారు. వారిని గెలిపిస్తే మరింత వేగంగా అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. ఓటును ఆయుధంగా చేసుకుని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి, మన అభివృద్ధిని మనమే ముందుకు తీసుకెళ్లాలని ప్రజలకు పిలుపునిచ్చారు. స్టేషన్ ఘనపూర్ తన పుట్టినిల్లు లాంటిదని, ఈ ప్రాంత ప్రజలు అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో 18 వార్డులలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు అభ్యర్థి కనకం రమేష్, 7వ వార్డు అభ్యర్థి అన్నపు సుమలత, 8వ వార్డు అభ్యర్థి చాతర బోయిన సత్యనారాయణ, 9వ వార్డు అభ్యర్థి సొదరపల్లి సంపత్ రాజ్ మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య- శిరీష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు, వార్డు అబ్జర్వర్లు ఇన్చార్జిలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మీ వాడిగా వస్తున్న.. ఆదరించి ఆశీర్వదించండి





- 13వ వార్డు స్వతంత్ర అభ్యర్థి రడపాక ఆరోగ్యం ఓటర్లకు విజ్ఞప్తి
- అభిమానులతో కలిసి భారీ ర్యాలీతో.. ఇంటింటి ప్రచారం నిర్వహించిన స్వతంత్ర కౌన్సిలర్ అభ్యర్థి రడపాక ఆరోగ్యం

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 5**
మీ కొడుకు నై వస్తున్న.. మీవాడిగా స్వతంత్ర అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని, ఈనెల 11న స్టేషన్ఘన్పూర్ పట్టణంలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బ్యాటరీ టార్చి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కౌన్సిలర్ స్వతంత్ర అభ్యర్థి రడపాక ఆరోగ్యం 13వ వార్డు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గురువారం అభిమానులు, నాయకులు వార్డు ప్రజలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ.. గెలుపు ఆవశ్యతను వివరిస్తూ.. ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆరోగ్యం మాట్లాడుతూ..మున్సిపల్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న నేను, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించాలనే లక్ష్యంతో మీ ముందుకు వచ్చానని అభ్యర్థి తెలిపారు. పార్టీ రాజకీయాలకు అతీతంగా, కేవలం ప్రజల సంక్షేమమే నా ఆశయమని ఆయన పేర్కొన్నారు. వార్డు అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, పారిశుధ్యం, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రతినిధిగా, ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో, భారీ మెజారిటీతో గెలిపించి సేవ చేసే అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు. స్వతంత్ర అభ్యర్థికి మద్దతు తెలుపుతూ ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాతంగి కుమార్, సింగపురం రవి, రాజారపు రవి, శేషి కుమార్, రంజిత్, నవీన్, రంజిత్, చింటూ, రాజ్ కుమార్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తొలి గురువులు అడ్వకేట్ విజయ రెడ్డి భగవాన్ రెడ్డి దంపతులను కలిసిన పిఆర్టియు తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ : రావులకార్ వెంకటేష్ (ఆర్కే)




**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 5**
తొలి గురువులు అడ్వకేట్ విజయ రెడ్డి భగవాన్ రెడ్డి దంపతులను గురువారం పిఆర్టియు తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రావుల కార్ వెంకటేష్ (ఆర్కే) మర్యాద పూర్వకంగా కలిశారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలోనే మొట్ట మొదటిసారి సుమారు 45 సంవత్సరాల క్రితం జమ్మికుంట రోడ్డు సమీపంలో విద్య సంస్థలను నెలకొల్పి తనకు చిన్నతనంలో ఒక మార్గదర్శకులై తొలి గురువులుగా నిలిచారని కంకణాల విజయ రెడ్డి భగవాన్ రెడ్డి దంపతుల విద్య సేవలను ఘనంగా పొగిడారు. గతంలో విజయరెడ్డి జెడ్పిటిసిగా గెలిచి హుజూరాబాద్ పట్టణ ప్రాంతానికి అమూల్యమైన సేవలు అందించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తన తొలి గురువు విజయ రెడ్డికి రెండుచేతులు జోడించి నమస్కరించారు. ఇట్టి విద్యాసంస్థల్లో చదువుకుని నేడు పిఆర్టియు తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్నికైన సందర్భంలో ఎందరో ఉపాధ్యాయులకు, పాఠశాలలకు, నిరుద్యోగులకు అనేక రకాల సేవలు అందించే మహాభాగ్యం తనకు దక్కేందుకు బాటలు వేసిన వారిని ఈ సందర్భంగా వారిని వెయ్యినోళ్ళ పొగిడారు. ఆర్కే వెంకట్. తనువిద్యావేత్తగా, ఉపాధ్యాయ సంఘ నేతగా, సామాజిక వేత్తగా రూపొందించుటకు వీరిఉచిత విద్య సంస్థలు మరి తనకు ఎంతగానో దోహద పడ్డాయని వారిని అభినందించారు.



ఇదే సందర్భంలో ఆర్కే వెంకట్ ను దంపతులిద్దరూ ఆశీర్వదించి అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని శుభాకాంక్షలు తెలుపుతూ.. ఆశీర్వదించారు. తదనంతరం వారిచేత పిఆర్టియు తెలంగాణ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరింపజేశారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణమిత్రులు ,శ్రేయోభిలాషులు,పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం కార్యక్రమ 'కరపత్రిక" ఆవిష్కరణ

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 5**
ఓరుగల్లు వైభవాన్ని చాటే విధంగా, శివతత్వాన్ని చాటే విధంగా ప్రతీ ఏటా ఏనుగుల రాకేష్ రెడ్డి సారథ్యం ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హన్మకొండ, హయగ్రీవ చారి గ్రౌండ్స్ లో నిర్వహిస్తున్న మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం కార్యక్రమ 'కరపత్రిక" ను గురువారం హరిత హోటల్ లో శ్రీ భద్రకాళి ఆలయ ప్రధాన అర్చకులు, బ్రహ్మశ్రీ శేషు అయ్యగారు, ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీ జైపాల్ రెడ్డి సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శేషు అయ్యగారు మాట్లాడుతూ.. ఓరుగల్లు ఒక ఆధ్యాత్మిక కేంద్రం, ఇక్కడ ఒకటే నగరంలో పంచాత్మక లింగాలు ఉన్నాయని, ఈ విశిష్ఠత దేశం మొత్తంలో ఒక ఓరుగల్లుకు మాత్రమే ఉందన్నారు. ఓరుగల్లు లో పుట్టిన ప్రతీ బిడ్డలో ఏదో ఒక ప్రాధాన్యత ఉంటుంది. అది ఈ మట్టిలో పుట్టిన ప్రతీ బిడ్డకు సహజ సిద్ధంగా లభిస్తుందన్నారు. ఈ విశిష్ఠతను ప్రపంచానికి చాటి చెప్పడం కోసం ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాకేష్ రెడ్డి చేస్తున్న ఈ ప్రయత్నం దిగ్విజయంగా సాగడానికి ఆ అమ్మవారి ఆశీస్సులు ఉంటాయి. అందరి సహకారం కూడా తోడవ్వాలని పిలుపునిచ్చారు. ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.. ఓరుగల్లు ఒక ఆధ్యాత్మిక సాంస్కృతిక కేంద్రం, ఇక్కడ ఎన్నో కళలు ఫరీడవిల్లాయన్నారు. దాశరథి, కాళోజీ లాంటి కవులెందరో పుట్టిన నేల ఇదని, 400 ఏళ్లపాటు కాకతీయ రాజదానిగా విలసిల్లిన ఈ నగరం శివతత్వానికి కేంద్రం. కాబట్టి, ఈ ప్రాంత విశిష్ఠతను చాటి చెప్పడం కోసం ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం గత 6 ఏళ్లుగా నిర్వహిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమం కేవలం ఇండస్ ఫౌండేషన్ శివరాత్రి కార్యక్రమం కాదని ఈ రోజు ఇది ఓరుగల్లు ఉత్సవం, కాకతీయుల ఉత్సవంగా మారిందని, ప్రజలంతా ఇది మన ఉత్సవం అని అక్కున చేరుకున్నారని అన్నారు. ప్రతీ ఏడాది లాగే అనేక ఆధ్యాత్మిక, సాంస్కృతిక, కళా రూపాలతో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శివ పార్వతీ కళ్యాణంతో సాయంత్రం 5 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని, శ్రీ రాధామణోహర్ దాస్ ప్రవచనం,
పద్మశ్రీ కిన్నెర మిగిలయ్య కిన్నెర కళారూప ప్రదర్శన,
దేశపతి శ్రీనివాస్ సాహిత్య కళా వైభవ సందేశం, ఆర్పి పట్నాయక్ స్వరాభిషేకం, శశిధర శర్మ శాస్త్రీయ సంగీతం, నల్గొండ గద్దర్, కాసర్ల శ్యామ్, కొదారి శ్రీనివాస్ జానపద జాతర తో పాటు లింగోద్భవ సమయంలో సప్తహారతీ
పేరణీ శివతాండవం తో పాటు ప్రతీ ఏడాది లాగే ఆధ్యాత్మిక, సాంస్కృతిక, కళా, సేవా, పర్యావరణ, ఇత్యాది రంగాల్లో నిస్వార్థ సేవలందించిన ఉత్తములకు కాకతోయ పురస్కారం కూడా ప్రధానం చేస్తామని తెలిపారు. కావున ఓరుగల్లు ప్రజలంతా ఈ నెల 15 న ఇండస్ ఫౌండేషన్ మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనంలో పాల్గొని తరించాలని ఆహ్వానించారు. విశ్వ హిందూ పరిషత్ వరంగల్ జిల్లా అధ్యక్షులు జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఓరుగల్లులో ఎక్కడ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, హిందుత్వ వేడుకలు జరిగినా విశ్వహిందూ పరిషత్ మద్దతుగా నిలుస్తుందని అన్నారు. భారత దేశం సనాతన ధర్మానికి పుట్టినిల్లు, అందులో మన ఓరుగల్లు శివతత్వానికి ఆధ్యాత్మికతకు పేరుగాంచిందన్నారు. మన ఓరుగల్లులో ఎక్కడ తవ్వినా శివ లింగాలు బయటపడతాయని, అంతటి విశిష్ఠత గలది మన ప్రాంతం అని, ఆ వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు చేరవేయడానికి ఇండస్ ఫౌండేషన్ చేస్తున్న ప్రయత్నం అభినందనీయమన్నారు. ఇలాగే ఇంకెన్నో ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఆర్జిల్లా కార్యదర్శి ఎలగందుల రాజు, కార్పొరేటర్ రవి నాయక్, ప్రముఖ యోగ గురువు పోషాల శ్రీనివాస్, ఇండస్ ఫౌండేషన్ కార్యదర్శి పురుషోత్తం యాదవ్, మహాశివరాత్రి కార్యక్రమ నిర్వాహకులు కత్తుల అభిషేక్, సుకాంత్, దీపక్, అఖిల్ రెడ్డి, అయినవోలు సర్పంచ్ గడ్డం రఘువంశి, సోమదేవరపల్లి సర్పంచ్ కృష్ణమూర్తి, కొమురయ్య, కొడారి రవి, సుమన్ గౌడ్, గువ్వ రాజేష్, రవీందర్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, వంశీ, రాజేందర్, పిన్నింటి విజయ్, వైనాల నరేష్, బోడ విజయ్, లక్ష్మణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.





# ఇంతకూ కూటమి నేతలు ఏం చెప్ప దల్చుకున్నారు

**భారతీయ వెలుగు అమరావతి,ఫిబ్రవరి 5 :**
కూటమి ప్రభుత్వం ముసుగులో నారా చంద్రబాబు ప్రభుత్వం ఉందని.. ఇంతకీ చంద్రబాబు, పవన్, మాధవ్, కేశవ్ ప్రజలకు ఏం చెప్పదలుచుకున్నారని మాజీ మంత్రి పేర్ని నాని ప్రశ్నించారు.. లడ్డూ వివాదంపై తాజాగా మాజీ మంత్రి మీడియా సమావేశంలో మాట్లాడారు. కేశవ్ తన ఆర్థిక శాఖ గురించి, ప్రభుత్వ అప్పుల గురించి పట్టదు. ఆ శాఖను ఆయన నడుపుతారా.. చంద్రబాబు నడుపుతారా తెలియదన్నారు.. కెమికల్స్ కలిపి ఆవు నెయ్యి కలిపారని చెప్పిన కేశవ్.. తక్కువ ధరలకు నెయ్యి కొన్నారు కాబట్టి అది కల్తీ నెయ్యి అంటున్నారన్నారు.. వారి ప్రభుత్వంలోనే హర్ష్ డెయిరీని ఇన్స్పెక్షన్ చేసి అన్నీ సంతృప్తికరంగా ఉన్నాయని అప్రూవ్ చేశారని ఆరోపించారు. అక్టోబర్ 2018 మాకేం సంబంధం.. ఫిబ్రవరి 2019 మాకేం సంబంధం అన్నారన్నారు.. మరి మే 2019 లో కేబినెట్ ఎలా పెట్టారు? అని ప్రశ్నించారు. మీ ఆపద్ధర్మ ప్రభుత్వంలో చాలా నిర్ణయాలు కూడా తీసుకున్నారు.. హర్ష్ ఫ్రెష్ డెయిరీ నుంచి 291 రూపాయలకు టీడీపీ కొనుగోలు చేసింది.. మరి ఇది భోలే బాబా డెయిరీ నే కదా? అని నిలదీశారు. 319, 329 తప్పన్నారు.. తాము రావటానికి రెండు నెలల ముందు 291కి వాళ్ళు ఎలా కొనుగోలు చేశారని చెప్పారు.. 2014- 19 మధ్య హర్ష్ ఫ్రెష్ డెయిరీ నుంచి కొన్నారు.. మీ ప్రభుత్వం సమయంలో మీ సొంత సంస్థ హెరిటేజ్ రేట్లు ఎలా ఉన్నాయో చెప్పే ధైర్యం మీకు ఉందా? అని మాజీ మంత్రి పేర్ని నాని నిలదీశారు. 'హెరిటేజ్ కంపెనీలో ప్రతీ ఆరు నెలలకు రేటు ఎలా ఉందో చెప్పండి.. ఎవరు అపచారం చేశారో.. ఎవరు హిందువో.. ఎవరు ఏంటో అర్థం అవుతుంది.. పవన్ ఉచ్ఛం.. నీచం లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు.. పవన్ కళ్యాణ్ ఎన్ని మతాలు మారారు.. తమ్ముడు కోటింగ్ ఇచ్చిన తర్వాత ఒక అన్నయ్య మాట్లాడారు.. సనాతన హిందువు అని చెప్పుకునే పవన్, నాగబాబుకు దేవుడంటే భయం లేదు.. భక్తి లేదు. జగన్ మీరు మా మతం జోలికి రావొద్దు అంటూ దిగజారి మాట్లాడారు.. మీ ప్రభుత్వం హాయంలో పెంటపాడులో తగలబడ్డ రథం ముద్దాయిని ఇప్పటి వరకు పట్టుకున్నారా? 250 ఆలయాలు ధ్వంసం చేశారని చంద్రబాబు మాట్లాడారు..

# శ్రీవారికి చంద్రబాబు ఒక్కడే భక్తుడా

» జగన్‌ను దెబ్బతీయడమే బాబు లక్ష్యం
» అందుకే వ్యవస్థలను వాడుకున్నారు
» ఇప్పుడేమో శ్రీవారిని వాడుకుంటున్నారు
» టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి

**భారతీయ వెలుగు తిరుపతి,ఫిబ్రవరి 5 :**
వైసీపీ, మాజీ సీఎం జగన్‌ను నాశనం చేయాలని సీఎం చంద్రబాబు అనేక కుట్రలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. దానికోసం ఇప్పటి దాక వ్యవస్థలను వాడుకున్నారు.. ఇప్పుడు వేంకటేశ్వర స్వామిని వాడుకుంటున్నారని విమర్శించారు. దొరికిపోయిన దొంగలు అనేలా చంద్రబాబు, పవన్, బీజేపీ నేత మాధవ్ ప్రెస్ మీట్ ఉందన్నారు. తప్పులు చేసినందుకు చంద్రబాబు క్షమాపణలు చెప్పాలని జగన్ డిమాండ్ చేస్తే.. ఉలిక్కిపడి చంద్రబాబు ఈరోజు ముగ్గురు నేతలను తీసుకుని వచ్చారన్నారు. అవసరం అయితే గొడ్డు మాసం తింటాను అని పవన్ కళ్యాణ్ చాలాసార్లు చెప్పారని ఆరోపించారు. చంద్రబాబుకు అమ్ముడుపోయి పవన్ కళ్యాణ్ ఇలా మాట్లాడారన్నారు. స్వామికి చంద్రబాబు ఒక్కడే భక్తుడా?.. ఇంకా ఎవరు లేరా? అని ప్రశ్నించారు చంద్రబాబు హయాంలోనే వేలాది ఆలయాలు కూల్చివేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరుమలలో మద్యం అమ్మారని.. బిర్యానీ తిన్నారన్నారు. తొక్కిసలాటలో ఆరుగురు చనిపోయారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే ఇలా ఎన్నో దారుణాలు జరిగాయని విమర్శించారు.. మంచి పనులే చేస్తే అలిపిరి దగ్గరే చంద్రబాబుపై బాంబు దాడి ఎందుకు జరిగింది? సిట్ రిపోర్టులో ఏముంది...జబ్బు పడినా అవులు, అనారోగ్యంతో ఉన్న ఆవుల వల్ల కూడా అలా జరుగుతుందని రిపోర్టులో ఉంది.సిట్ ఇచ్చిన చార్జ్ షీట్ గురించి ఇప్పటి వరకు మాట్లాడటం లేదు.. రిటన్ చేసినా నాలుగు ట్యాంకులను మళ్ళీ తిరుమల పంపించింది కూటమి ప్రభుత్వం. కొరియా నుంచి వచ్చిన కెమికల్స్ తెచ్చారంటూ కొత్త రాగం పాడుతున్నారు. సిట్ ఇచ్చిన రిపోర్టులో ఎక్కడ అనిమల్ ఫ్యాక్ట్ లేదని చెప్పారు. తన భాగస్వామ్య పార్టీలతో జగన్ పై కుట్రకు చేస్తున్నారు.. దీని వెనుక కుట్ర ఉంది అంటూ అబద్దాలు చెబుతున్నారు . ఏకసభ్య కమిషన్ వేసి మమ్మల్ని నేరస్థులుగా చేయాలనే ప్రయత్నం తప్ప ఎమీలేదు.

# దేవుడు ఆదేశించిండు..

- నేను ఇట్లా నడుచుకుంటూ వచ్చిన..
- నీకు లక్ష రూపాయలు సాయం చేసిన!
- సదాశివపేటలో నిమ్మ సోడా అమ్మే మహిళతో చెప్పిన జగ్గారెడ్డి
- ఎవరైనా కష్టంలో ఉన్నారంటే తక్షణమే స్పందించి సాయం చేసే గుణం నాది
- తన తల్లిదండ్రులు అట్లాంటి పుట్టుకను ఇచ్చారని వివరించిన జగ్గారెడ్డి
- తానిస్తున్న రూ.లక్షతో సోడా మెషిన్ తెచ్చుకొని వ్యాపారం బాగా నడిపించుకోవాలని చెప్పిన జగ్గారెడ్డి

హైదరాబాద్ పిబ్రవరి 5 భారతీయ వెలుగు

ఆ దేవుడు ఆదేశించాడు. నేను ఇట్లా కారు దిగి నడుచుకుంటూ వచ్చిన. ఈరోజు నాతో నీకు సాయం జరగాలని రాసిపెట్టింద ని నాకు కూడా అందరిని ఎట్లున్నారని అడిగే అలవాటు ఉంది. ఎవరైనా కష్టాల్లో ఉన్నారంటే వెంటనే సాయం చేస్తుంటా. నా తల్లిదండ్రులు నాకు ఇట్లాంటి పుట్టుకనిచ్చార ని పేర్కొన్నారు ఇదిగో ఈ లక్ష రూపాయలు తీసుకొని సోడా మిషన్ కొనుక్కో. వ్యాపారం మంచిగా చేసుకో" అంటూ



సదాశివపేటలోని నిమ్మ సోడా అమ్మే మహిళతో జగ్గారెడ్డి అన్నారు

లిసోడా తాగి..రూ.లక్ష సాయం చేసిన మానవత్వం ఉన్న మనిషి జగ్గారెడ్డి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గురువారం సదాశివపేట పట్టణంలో పర్యటించారు.ఆయన కారు దిగి వెళ్తుండగా నిమ్మ సోడా అమ్మే బండి కనిపించింది. ఆయన అక్కడ ఆగారు. నిమ్మకాయ సోడా తాగుతూ ఆ బండిని నడుపుతున్న మహిళతో ముచ్చటించారు.

"ఏమ్మా ఎట్లా ఉంది వ్యాపారం.. మంచిగా జరుగుతోందా" అని అడిగారు. " కొత్త మెషిన్ కొనుక్కుంటే సోడాల గిరాకీ ఎక్కువవుతుంది. ఇప్పుడు చేస్తున్న వ్యాపారంలో ఏమీ మిగలడం లేద ని మీరు ఏదైనా సాయం చేస్తే బండి మంచిగా నడుపుకుంటాం" అంటూ ఆ మహిళ చెప్పింద ని అన్నారు "ఎన్ని డబ్బులు ఇస్తే సోడా మిషన్ వస్తుంది? మీరు మంచిగా బతకగలుగుతారు? " అని జగ్గారెడ్డి అడిగారు."లక్ష రూపాయలు పెడితే కొత్త మిషన్ వస్తుంద ని ఈ ఎండాకాలంలో రోజుకు మూడు వేల రూపాయల దాకా వ్యాపారం అవుతుంద ని మీరు సాయం చేస్తే మంచిగా బతుకుతం" అంటూ ఆ మహిళ బదులిచ్చింది. వెంటనే జేబులోంచి లక్ష రూపాయలు తీసిన జగ్గారెడ్డి.. " ఇదిగో ఈ లక్ష రూపాయలు తీసుకో.. ఎండాకాలం వచ్చేలోగా సోడాల మిషన్ కొనుక్కో. రోజుకు మూడు వేలు సంపాదించు" అంటూ ఆమెకు లక్ష రూపాయలు అందించా రు అప్పటికప్పుడే లక్ష రూపాయలు ఇస్తాడని ఊహించని ఆ మహిళ.. "అయ్యో సార్.. ఇప్పుడే ఇచ్చేస్తున్నారా" అంటూ సంతోషపడ్డది. జగ్గారెడ్డికి నమస్కరించింద ని ఈ లక్ష రూపాయలతో మీరు బాగుపడాలి మంచిగా వ్యాపారం జరగాలి అంటూ చెప్పి జగ్గారెడ్డి అక్కడి నుంచి ముందుకు వెళ్లార ని తెలిపారు "దేవుడు ఆదేశించాడు.. నేను ఇట్లా నడుచుకుంటూ వచ్చాను. సోడా అమ్మే నీకు లక్ష సాయం జరగాలని రాసి పెట్టి ఉంది. అందరికీ సాయం చేసే పుట్టుకను నా తల్లిదండ్రులు నాకు ఇచ్చార ని అన్నారు

## ఆల్ ఇండియా పోలీస్ ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీల నిర్వహణపై డిజిపి సమీక్ష

హైదరాబాద్: ఫిబ్రవరి 5: భారతీయ వెలుగు

తెలంగాణ పోలీస్ శాఖ ఆతిథ్యమివ్వనున్న '74వ బి.ఎన్. మల్లిక్ మెమోరియల్ ఆలిండియా పోలీస్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ నిర్వహణపై రాష్ట్ర డిజిపి బి. శివధర్ రెడ్డి తన కార్యాలయంలో గురువారం నాడు సంబంధిత పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆల్ ఇండియా ఫుట్బాల్ ఛాంపియన్ షిప్ పోటీలను తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న నేపథ్యంలో పోటీల నిర్వహణపై జరుగుతున్న ఏర్పాట్లను ఈ సందర్భంగా పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో డిజిపి మాట్లాడుతూ.....వచ్చే నెల మార్చి 23 నుంచి ఏప్రిల్ 5 వరకు హైదరాబాద్ వేదికగా ఈ మెగా టోర్నీ జరగనుందని , దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, కేంద్ర భద్రతా బలగాల నుంచి 53 జట్లు ఈ పోటీల్లో పాల్గొంటాయని తెలిపారు. సుమారు 2100 మంది క్రీడాకారులు, అధికారులు భాగస్వాములు కాబోతున్నారని తెలియజేశారు. మార్చి 23న జట్లన్నీ నగరానికి చేరుకుంటాయని, మార్చి 25న మధ్యాహ్నం 3 గంటలకు గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో




ప్రారంభ వేడుకలు నిర్వహిస్తామని డిజిపి అన్నారు. ఈ పోటీల నిర్వహణ కోసం నగరం చుట్టుపక్క మైదానాలను తనిఖీ చేశామని, మైదానాలను కొన్ని మ్యాచ్‌ల కోసం, మిగిలిన మైదానాలను ప్రాక్టీస్ కోసం కేటాయించినట్లు పేర్కొన్నారు. గచ్చిబౌలి స్టేడియం, తెలంగాణ పోలీస్ అకాడమీలలోని వంటి మైదానాలలో ఈ పోటీలు జరగనున్నాయని తెలిపారు.

పోటీల నిర్వహణ కోసం వివిధ కమిటీలు పనిచేస్తున్నాయని, క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వసతి, రవాణా సౌకర్యాలను పకడ్బందీగా ఏర్పాటు చేశామని డిజిపి పేర్కొన్నారు.ఏప్రిల్ 5న ఫైనల్ మ్యాచ్ అనంతరం ముగింపు వేడుకలను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఫుట్బాల్ క్రీడాకారులతో ఎగ్జిబిషన్ మ్యాచ్ ను నిర్వహించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. గత సంవత్సరం 73 వ బి.ఎన్ మల్లిక్ ఆల్ ఇండియా పోటీలను నిర్వహించిన త్రిపుర రాష్ట్రానికి వెళ్లి వచ్చిన పోలీస్ అధికారులతో సంబంధిత వివరాలను డిజిపి అడిగి తెలుసుకున్నారు ఈ పోటీల్లో పాల్గొనాలనుకునే జట్లు ఫిబ్రవరి 10 నుంచి మార్చి 10 వరకు ఆలిండియా పోలీస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు అధికారిక పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటాయని, దేశవ్యాప్త పోలీస్ బలగాల మధ్య క్రీడా స్ఫూర్తిని, ఐక్యతను పెంపొందించేలా ఈ పోటీలను పకడ్బందీగా నిర్వహించాలని డిజిపి బి. శివధర్ రెడ్డి సంబంధిత పోలీస్ అధికారులకు స్పష్టం చేశారు. ఆర్ బి వి ఆర్ ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ శ్రీమతి అభిలాష బిస్త్, సైబరాబాద్ సిపి ఎం. రమేష్, హైదరాబాద్ అడిషనల్ సిపి తఫ్సీర్ ఇక్బాల్, ఐ జి పి , స్పోర్ట్స్ గజరావు భూపాల్ తదితరులు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కదిలిన జగ్గారెడ్డి కుటుంబం

- సదాశివపేట లో జగ్గారెడ్డి సుడిగాలి పర్యటన
- సంగారెడ్డి పట్టణం లో ప్రత్యేక ఆకర్షణ గా జయాచైతన్య రెడ్డి ఇంటింటి ప్రచారం
- సంగారెడ్డి లో సభలు, సమావేశాలు, చేరికలు, ఇంటింటి ప్రచారం తో హోరెత్తించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



హైదరాబాద్ పిబ్రవరి 5 భారతీయ వెలుగు

మున్సిపల్ ఎన్నికలకు కొన్ని రోజులే మిగిలి ఉండటం తో సంగారెడ్డి, సదాశివపేట నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ తన ప్రచార వేగాన్ని పెంచింది. జగ్గారెడ్డి కూతురు జయాచైతన్య రెడ్డి, సంగారెడ్డి డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి సంగారెడ్డి పట్టణంలో ఇంటింటి ప్రచారం లో పాల్గొన్నారు. జయాచైతన్య రెడ్డి సంగారెడ్డి పట్టణం లోని 21,19,29,8,27 వ వార్డులలో ప్రచారం నిర్వహించారు. ఇల్లుల్లు తిరుగుతూ, అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ జయాచైతన్య రెడ్డి అందరినీ ఆకర్షించారు. ప్రచారం సందర్భంగా జయా రెడ్డి కి ప్రజలు తమ సమస్యలను వివరించారు. మీకు జగ్గారెడ్డి ఉన్నారు, ధైర్యంగా ఉండండి అంటూ ప్రజలకు భరోసా కల్పించారు. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, సంగారెడ్డి పట్టణం అభివృద్ధి లో ముందుకు సాగాలి అంటే కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి సంగారెడ్డి పట్టణం లోని 24,25,26,05,38 వ వార్డులలో ఇంటిటి ప్రచారం నిర్వహించారు. సంగారెడ్డి మున్సిపాలిటీ లోని 38 వార్డులలో అన్ని చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని, జగ్గారెడ్డి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి పట్టణానికి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి సంగారెడ్డి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతారని తెలిపారు. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి కాంగ్రెస్ పార్టీకి ఓటేసి అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించాలన్నారు.

### సదాశివపేట లో జగ్గారెడ్డి సుడిగాలి పర్యటన

సదాశివపేట లో టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. సదాశివపేట శంభు లింగేశ్వర ఆలయం మొదలుకుని దుర్గమ్మ గుడి , గాంధీ చౌక్ , శాస్త్రి రోడ్ , బస్టాండ్ , సుభాష్ రోడ్ , తిలక్ రోడ్ గుండా పాదయాత్రగా తిరుగుతూ సందడి చేశారు. వ్యాపారులను,ప్రజలను పలకరిస్తూ ముందుకు సాగారు. గాంధీ చౌక్ లో ఒక దుకాణం లో కూర్చుని కాంగ్రెస్ నాయకులు, పట్టణ ప్రజల తో సమావేశం అయ్యారు. చాయ్ తాగుతూ కాసేపు



ముచ్చటించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులకు పలు సూచనలు చేశారు. సదాశివపేట పట్టణం లోని 26 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. అలా గెలిపించుకుంటే సీఎం రేవంత్ రెడ్డి వద్దకు వెళ్లి నిధులు తీసుకువచ్చి సదాశివపేట పట్టణాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. ఎన్నికల్లో గెలుపే ముఖ్యమని, గెలిచి తనవద్దకు రావాలన్నారు. ఈ పర్యటన లో జగ్గారెడ్డి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామ్ రెడ్డి, స్థానిక నాయకులు, చిరు, కంది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి మున్సిపాలిటీ 23,04 వ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం..

పెద్దపల్లి పిబ్రవరి 5 భారతీయ వెలుగు



మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 23, 4వ వార్డుల్లో స్థానిక కార్యకర్తలు నాయకులతో కలిసి గడపగడపకు వెళ్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు తాడూరి శ్రీమాన్నారాయణ మరియు కొమ్ము సుధాకర్ గార్లను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓట్లను అభ్యర్థించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

ఈ కార్యక్రమంలో వార్డుల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ఇంచార్జులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఫెన్సింగ్ పరికరాల కొనుగోలుకు కొటేషన్లు స్వీకరణ.

**చివరి తేదీ: 10.02.2026**

**జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఆర్. కోటాజీ**

హైదరాబాద్ పిబ్రవరి 5 భారతీయ వెలుగు

హైదరాబాద్ జిల్లాలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు/క్రీడా అకాడమీ విద్యార్థుల అవసరాల దృష్ట్యా ఫెన్సింగ్ (ఖీవఅఛఱఅస్త్ర) క్రీడకు సంబంధించిన ఎలక్ట్రానిక్ పరికరాలు మరియు అనుబంధ సామగ్రి కొనుగోలు చేయుటకు చర్యలు చేపట్టబడుతున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఆర్. కోటాజి ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంలో దిగువ పరికరాలు అవసరమని తెలియజేయబడింది:

1. సాబర్ ఎలక్ట్రానిక్ వెపన్,
2. వైట్ కిట్ -- 350 న్యూటన్,
3. హ్యాండ్ గ్లవ్స్,
4. సాబర్ ఎలక్ట్రానిక్ మాస్క్,
5. క్రొకడైల్ క్లిప్,
6. సాబర్ ఎలక్ట్రానిక్ జాకెట్,
7. సాబర్ బాడీ వైర్,
8. కిట్ బ్యాగ్,
9. ఫాయిల్ ఎలక్ట్రానిక్ వెపన్,
10. ఫాయిల్ ఎలక్ట్రానిక్ మాస్క్,
11. ఫాయిల్ ఎలక్ట్రానిక్ జాకెట్,
12. ఫాయిల్ బాడీ వైర్,
13. ఎపీ (జుజూవవ) ఎలక్ట్రానిక్ వెపన్,
14. ఎపీ మాస్క్,
15. ఎపీ బాడీ వైర్,
16. సంబంధిత కిట్ బ్యాగులు.

ఈ కొనుగోళ్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం చేపట్టబడతాయని, సంబంధిత సరఫరాదారులు/సంస్థలు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కార్యాలయం, 4వ అంతస్తు, స్నేహ సిల్వర్ జూబ్లీ భవనం, కలెక్టర్ కాంప్లెక్స్, లకిడికాపూల్ హైదరాబాదు జిల్లా నందు "కొటేషన్" లను 10.02.2026 లోపు సమర్పించావలసిందిగా తెలిపారు . మరిన్ని వివరాల కోసం నెం. 9849995875 సంప్రదించగలరని తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సమన్వయ సమావేశం

హైదరాబాద్ పిబ్రవరి 5 భారతీయ వెలుగు




రానున్న మున్సిపల్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సంబంధించి ఈరోజు ఇస్నాపూర్, ఇంద్రేశం మున్సిపాలిటీలకు చెందిన మున్సిపల్ కమిషనర్లు, రిటర్నింగ్ అధికారులు, ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ బృందాలు, అసిస్టెంట్ ఎలక్షన్ ఎక్స్‌పెండిచర్ ఆబ్జర్వర్లు, మాస్టర్ ట్రైనర్లు, పోటీ చేస్తున్న అభ్యర్థులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఆర్.సి.పురం డివిజన్ ఏసీపీ సీహెచ్ వై శ్రీనివాస్ కుమార్ హాజరై మాట్లాడుతూ.. ఎన్నికలు శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన సూచనలు చేశారు. పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) నిబంధనలను పాటించాలన్నారు. ర్యాలీలు, ఊరేగింపులు చేసేవారు ముందస్తుగా పోలీసుల నుంచి అనుమతులు తీసుకోవాలన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే డయల్ 100 ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఫ్లాగ్ మార్చ్

హైదరాబాద్ పిబ్రవరి 5 భారతీయ వెలుగు



రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈరోజు జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు జీనోమ్ వ్యాలీ ఎస్‌హెచ్‌వో గోపగాని గురువయ్య తెలిపారు. జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ సిబ్బంది, జగద్గిరిగుట్ట పోలీస్ సిబ్బంది కలిసి గ్రామంలో ఫుట్ ప్యాట్రోలింగ్ నిర్వహిస్తూ అనుమానాస్పద కదలికలపై నిఘా ఉంచినట్లు తెలిపారు. ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడంతో పాటు విజిబుల్ పోలీసింగ్, శాంతి భద్రతలను కట్టుదిట్టంగా అమలు చేయడానికి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శుక్రవారం ఫిబ్రవరి 6, 2026

# అల్లునూరును అభివృద్ధి చేస్తాం ... బిజెపికి ఒక అవకాశం ఇవ్వండి.....

- అలుగునూరు మార్పు బిజెపితోనే సాధ్యం...
- కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయండి...8వ డివిజన్ బిజెపి కార్పొరేటర్ అభ్యర్థి తూర్తి సంతోష్ ను గెలిపించండి...
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర



కరీంనగర్ పిబ్రవరి 5 భారతీయ వెలుగు

అలుగునూర్ అభివృద్ధి , భవిష్యత్తు కోసం ఆలోచన చేసే బిజెపికి జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వాలని , అలుగునూరు సమగ్ర అభివృద్ధి , మార్పు బిజెపి తోనే సాధ్యమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూరులోని చేపల కాలనీ, తమిళ కాలనీ, వినాయక నగర్లో బిజెపి కార్పొరేటర్ అభ్యర్థి సంతోష్ తో కలిసి బొంతల కళ్యాణ్ చంద్ర ఇంటింటా విస్తృత ప్రచారం చేపట్టారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు మహానగరాలు వరంగల్, హైదరాబాద్ లకు ముఖద్వారంగా ఉన్న అల్లునూరు అభివృద్ధి చెందిందా..? వెనుకబాటుకు గురైందా...? అనే విషయంపై ప్రజలంతా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. అలుగునూరు అభివృద్ధి కోసం ఏ పార్టీ కూడా చిత్తశుద్ధితో ఆలోచన చేయలేదని , ఇక్కడి ప్రాంత వెనుకబాటు ప్రధాన కారణం ఇక్కడ అధికారం చెలాయించిన అనేక పార్టీల దేనన్నారు. ప్రధానంగా అలుగునూరు తలాపున మానేరు డ్యాం ప్రాజెక్టు ఉన్న గుక్కెడు తాగు నీళు తాగలేని దయనీయ పరిస్థితి ఇక్కడ ఉందని, 50 ఏళ్ల క్రితం కట్టిన మానేరు డ్యామ్ నుండి కనీసం ప్రజలకు తాగునీళ్లు అందించడానికి కృషి చేయలేని పార్టీలకు మళ్లీ ఎందుకు అవకాశం ఇవ్వాలని ఆయన ప్రశ్నించారు. మోసపూరిత హామీలు, మాయ మాటలు చెప్పే పార్టీల కు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలనీ, ఇక్కడి ప్రాంత ప్రజల సమస్యలు, అభివృద్ధి కోసం కృషి చేసే బిజెపి పార్టీకే ఈ ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులు, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ సహాయ సహకారాలతో 8వ డివిజన్ సమగ్రాభివృద్దే ధ్యేయం గా, అలుగునూరు డివిజన్ ప్రజల సంక్షేమం , బిజెపి లక్ష్యం గా అలుగునూరు మార్పు చేయాలనే సంకల్పంతో ఉన్న బిజెపికి ఈ ఎన్నికల్లో మద్దతు ఇచ్చి, . కమలం పువ్వు గుర్తుకు ఓటేసి , బిజెపి కార్పొరేటర్ అభ్యర్థి తూర్తి సంతోష్ ను గెలిపించాలని కోరారు.

అలుగునూర్ మార్పు కోసం పది ప్రధాన అంశాలను పరిష్కరించాలనే లక్ష్యంతో బిజెపి ఎన్నికల్లో పోటీ చేస్తుందని తెలిపారు. ముఖ్యంగాడివిజన్ మొత్తానికి 24 గంటల తాగు నీటి సౌకర్యం, డివిజన్లో పెండింగ్లో ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణల పూర్తి.. వీధిదీపాల ఏర్పాటు. నూతన స్మశాన వాటిక నిర్మాణం, వైకుంఠ రథం, కర్మకాండ నిలయం.,వరంగల్, హైదరాబాద్ రూట్లలో కరీంనగర్ పట్టణ స్వాగత తోరణం, నూతన బస్ స్టాప్ లు, సులబ్ కాంప్లెక్స్ నిర్మాణం..అలుగునూరు డివిజన్ మొత్తానికి వాడల పేర్లతో, రోడ్డు నంబర్లతో శాశ్వత చిరునామాలు గూగుల్ మ్యాపింగ్ తో.. అలాగే డివిజన్లోని అనుబంధ ప్రాంతాలకు అలుగునూరు 2 కింద అధికారిక గుర్తింపు, శ్రీ వెంకటేశ్వర కాలనీ, హుస్సేన్ నగర్, క్రిస్టియన్ కాలనీ, చేపల కాలనీ , తమిళ కాలనీ, వినాయక నగర్ లకు గుర్తింపు కోసం చర్యలు., డివిజన్లోని అర్హులైన ప్రతి ఒక్కరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందించడానికి కృషి., అత్యాధునిక వసతులతో హెల్త్ కేర్ సెంటర్, ఓపెన్ జిమ్, క్రీడా ప్రాంగణం , ప్రజల భద్రత కోసం ముఖ్య కూడలిలో సీసీ కెమెరాల ఏర్పాటు.డివిజన్లోని ప్రజల సమస్యల నమోదు కోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్., చేపల కాలనీ కెనాల్ సమీపంలో నూతన ఫిష్ మార్కెట్, కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం... డివిజన్లో మహిళలు, యువకులు , రైతుల ఉపాధి కల్పన కోసం కృషి.. లాంటి ప్రాధాన్యత అంశాలతో ఎన్నికల్లో పోటీ చేస్తున్న బిజెపి కి ఈఎన్నికల్లో మద్దతు ఇచ్చి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలందరినీ కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్ అభ్యర్థి తూర్తి సంతోష్, నాయకులు సిరిసిల్ల నరసయ్య, వినయ్, చిందం అంజి, మహిళా నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# పురపాలిక ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు... రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని

- మున్సిపల్ ఎన్నికల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమిషనర్




కరీంనగర్, ఫిబ్రవరి 05: భారతీయ వెలుగు

పురపాలిక ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.

మున్సిపల్ ఎన్నికల పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్ లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి ఈ కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ పురపాలక ఎన్నికలను షెడ్యూల్ ప్రకారం కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ లకు ఆదేశాలు జారీ చేశారు. పోలింగ్ కు అవసరమైన మేర బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పత్రాలు సిద్ధం చేసుకోవాలని, పోలింగ్ బృందాలు , డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద స్ట్రాంగ్ రూమ్ లలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. కౌంటింగ్ ముగిసిన తర్వాత మున్సిపాలిటీలలో చైర్ పర్సన్, కార్పొరేషన్లలో మేయర్ ఎన్నిక కోసం ఫారం 2 లను సిద్ధం చేసి సంసిద్ధం కావాలని, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులకు ముందుగానే సమాచారం అందించాలని అన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, చొప్పదండి, హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలలో జరుగుతున్న ఎన్నికలకు సంసిద్ధంగా ఉన్నామని తెలిపారు. మొత్తం 140 వార్డుల్లో 625 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు.

ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయిందని, 20 శాతం సిబ్బందిని అదనంగా రిజర్వులో ఉంచామని తెలిపారు. 90 మంది మైక్రో అబ్జర్వర్లు విధులు నిర్వహించనున్నారని, వెబ్ కాస్టింగ్ కి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లు ఏర్పాటు చేశామని వివరించారు. బ్యాలెట్ బాక్సులు, సిబ్బంది రవాణా కోసం తగినన్ని వాహనాలు ఏర్పాటు చేస్తున్నామని, కౌంటింగ్ ప్రక్రియకు సిబ్బంది నియామకం తదితర ఏర్పాట్లు పూర్తయినట్లు తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ అనంతరం మున్సిపల్ చైర్మన్, మేయర్ పరోక్ష ఎన్నికకు సిద్ధమవుతున్నామని తెలిపారు.

# తార్నాక సర్కిల్--43లో పారిశుద్ధ్య చర్యలు: ప్రజారోగ్యానికి జీహెచ్ఎంసీ ప్రాధాన్యం...







హైదరాబాద్, ఫిబ్రవరి 05: భారతీయ వెలుగు

గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, తార్నాక వార్డు పరిధిలోని హనుమాన్ నగర్లో ఉన్న హనుమాన్ ఆలయ పరిసర ప్రాంతాల్లో విస్తృత స్థాయి పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. ప్రజారోగ్య పరిరక్షణతో పాటు పరిశుభ్రమైన నగర నిర్మాణమే లక్ష్యంగా ఈ స్వచ్ఛత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ తార్నాక డివిజన్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి గారు, డీఈఈ (ఎస్డబ్ల్యూఎం) జి. నాగమణి, ఏఈఈ (ఎస్డబ్ల్యూఎం) ఎం. వినయ్ కుమార్, ఎస్ఎఫ్ఏ నాగేష్, ఎస్బీఎం జోనల్ నిపుణురాలు ప్రియ, అలాగే రామ్కీ సంస్థ ప్రతినిధి మమత పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం, పరిసర రహదారులు, కాలనీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి, శానిటేషన్ సిబ్బంది ద్వారా సంపూర్ణ శుభ్రత పనులు చేపట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి గారు మాట్లాడుతూ, నగర అభివృద్ధిలో పారిశుద్ధ్యం కీలకమైన అంశమని, దేవాలయాలు మరియు జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు కూడా స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, చెత్తను నిర్దిష్ట ప్రదేశాల్లోనే వేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. జీహెచ్ఎంసీ అధికారులు మాట్లాడుతూ, తార్నాక సర్కిల్--43 పరిధిలో ఇలాంటి పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని, ప్రజలకు ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యమని తెలిపారు.

## పిల్లల ఎదుగుదలను నిరంతరం మానిటర్ చేయాలి...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- సంక్షేమ శాఖ పని తీరు పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ఫిబ్రవరి-05: భారతీయ వెలుగు

పిల్లల ఎదుగుదలను నిరంతరం మానిటర్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంక్షేమ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు నిబంధనల ప్రకారం పనిచేసేలా పర్యవేక్షించాలని కలెక్టర్ అంగన్వాడి సూపర్వైజర్ లను ఆదేశించారు.అంగన్వాడీ కేంద్రాలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని 90 అంగన్వాడీ కేంద్రాల మరమ్మత్తుల కోసం 2 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసామని వాటిని సద్వినియోగం చేయాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో ఉన్న పిల్లల ఎదుగుదలను ప్రతి నెలా మానిటరింగ్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.గర్భిణీలు, బాలింతలు అంగన్వాడి కేంద్రాలకు వచ్చి ఒక పూట భోజనం తీసుకునేలా చూడాలని అన్నారు.అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పాలు, కోడిగుడ్లు, పప్పు దినుసులు, ఇతర ఆహార పదార్థాలు సరిగ్గా స్టోర్ చేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రం నుంచి అందించే ఆహార పదార్థాల నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో పాడైన ఆహార పదార్థాలు పిల్లలకు లేదా గర్భిణీ మహిళలకు ఇవ్వడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.అంగన్వాడీ టీచర్లు, సూపర్ వైజర్ల పనితీరు మెరుగు పరిచేలా సిడిపిఓ రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతివారం అంగన్వాడీ టీచర్ల సూపర్వైజర్ల పని తీరును పరిశీలిస్తానని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సిడిపిఓ లు అలేఖ్య , పుష్ప, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పుష్కర ఏర్పాట్లకు పక్క ప్రణాళిక రూపొందించాలి...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- గోదావరి పుష్కరాల ఏర్పాట్ల పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ఫిబ్రవరి-05: భారతీయ వెలుగు

పుష్కర ఏర్పాట్లకు పక్క ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గోదావరి పుష్కరాల ఏర్పాట్ల పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గోదావరి పుష్కరాల సమయంలో మంథని లో పుష్కర స్నానం చేసిన భక్తులు మిగిలిన దేవాలయాలను దర్శించుకునేలా ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. గత పుష్కరాల సమయంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ లు బి.గంగయ్య, సురేష్, దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ, ఇ.వై.టీం. తహరిం ఖాన్, జై దీప్ ,మిషన్ భగీరథ ఈఈ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 1.110 కేజీల గంజాయి పట్టివేత..



హైదరాబాద్ పిబ్రవరి 5 భారతీయ వెలుగు

రంగారెడ్డి ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది సరూర్నగర్ ప్రాంతంలో గంజ గంజాయి అమ్మకాలు జరుపుతున్న మహ్మద్ జహీర్ అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు.నిందితుడు వద్ద నుంచి 1.110 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని నిందితుడిని ఒక బైకును సరూర్నగర్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు అండ్ ఫోర్స్ మెంట్ టీం ఏ సిఐ తెలిపారు.

# 39వ ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్న వాసవి మూర్తి

- డివిజన్ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు..
- డివిజన్ జనసేన అభ్యర్థి వాసవి మూర్తి





**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 05:** కార్పొరేషన్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ 39వ డివిజన్లో ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్న జనసేన అభ్యర్థి బొక్కేనపల్లి వాసవి మూర్తి గురువారం డివిజన్ లో ముమ్మర ప్రచారం చేశారు. సామాన్య కుటుంబ నేపథ్యంతో ప్రజల మధ్యే జీవిస్తూ, ప్రజల సమస్యలను దగ్గరగా చూసి అర్థం చేసుకున్న వ్యక్తిగా... "నేను రాజకీయ నాయకురాలును కాదు... ప్రజా సేవకురాలిని" అనే నినాదంతో, అభివృద్ధి, పారదర్శక పాలనను లక్ష్యంగా పెట్టుకొని ఎన్నికల బరిలో నిలిచారు. నేను రాజకీయ పదవుల కోసం కాదు, నా డివిజన్ ప్రజల రోజువారీ సమస్యలకు పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ఎన్నికల బరిలో నిలిచానని, ప్రజల మధ్యే జీవిస్తూ, వారి కష్టాలు దగ్గరగా చూసి, మాటలతో 'చర్యలతో సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు వచ్చానని ప్రజలకు వివరిస్తున్నారు. డివిజన్లో త్రాగునీటి సమస్య, డ్రైనేజీ, రోడ్ల దుస్థితి, వీధిలైట్ల సమస్యలు ఎక్కువగా ఉన్నాయనీ, అంతేకాక పారిశుధ్యం, యువతకు ఉపాధి అవకాశాలు కూడా ప్రధాన సమస్యలుగా ఉన్నాయని, వీటన్నింటినీ ప్రాధాన్య క్రమంలో పరిష్కరించడమే లక్ష్యం అని తెలిపారు. గెలిచిన వెంటనే డివిజన్లో ప్రతి కాలనీకి సంబంధించిన సమస్యల జాబితాను సిద్ధం చేసి, అధికారులతో సమన్వయం కల్పించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని, ముఖ్యంగా త్రాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాలపై ముందుగా దృష్టి పెడతానని ప్రజలకు వివరిస్తున్నారు. డివిజన్ కే పరిమితం కాకుండా ప్రజల మధ్యే ఉండే ప్రజా ప్రతినిధిగా కొనసాగుతానని, నెలకొకసారి ప్రజాదర్బార్, సమస్యల స్వీకరణ కార్యక్రమం నిర్వహించి, ప్రతి సమస్యపై బాధ్యత తీసుకుంటాననీ వివరిస్తున్నారు. పారదర్శక పాలననే నా నినాదం అని, ప్రజల డబ్బు, ప్రజల అభివృద్ధికే ఖర్చు అవ్వాలని, ప్రతి పనిలో స్పష్టత, సమయబద్ధత, బాధ్యత తప్పనిసరిగా ఉండేలా చూస్తానని, అవినీతికి అవినీతికి ఎలాంటి స్థానం ఇవ్వననీ వివరిస్తున్నారు. యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి, అవకాశాలపై ప్రత్యేకంగా పని చేస్తాను. మహిళల భద్రత, స్వయం ఉపాధి, సంక్షేమ పథకాలు నేరుగా వారికి చేరే విధంగా చర్యలు తీసుకుంటాననీ తెలుపుతున్నారు. నేను వాగ్దానాలు చేసే నాయకురాలిని కాదని, పనులతో మాట్లాడే మహిళనని, 24 గంటలు అందుబాటులో ఉండే ప్రజా సేవకురాలినని ప్రజలకు ముక్తకంఠంతో వివరిస్తున్నారు. ప్రజలకు గౌరవం, సమస్యలకు పరిష్కారం, అభివృద్ధికి వేగం లభిస్తుందని, డివిజన్ను ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం అని వివరిస్తున్నారు. ఒక అవకాశం ఇవ్వండి... మీ నమ్మకాన్ని వృథా చేయను. మీ ఓటు మీ భవిష్యత్తు దాన్ని అభివృద్ధికి ఉపయోగిస్తానని ప్రచారంలో ప్రజలకు వివరిస్తున్నారు. గ్లాస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు ప్రభావతి, స్వప్న, మునీంద్ర, వెంకటేశ్వర్లు, రమ, వసంత, విమల, లక్ష్మి, గాయత్రీ పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలి

**–జోగిపేట సీఐ అనిల్ కుమార్**



**భారతీయ వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి :** ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించి అధికారులకు జోగిపేట సీఐ అనిల్ కుమార్ అన్నారు. గురువారం అందోల్–జోగిపేట పురపాలక సంఘములో మున్సిపల్ ఎన్నికలు –2026లో భాగంగా పోటీలో ఉన్నా అభ్యర్థులకు ఎన్నికల నియామవాలి, ఎన్నికల వ్యాయాలా నిర్వహణ పై అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమములో సీఐ ఎన్నికల వ్యయ పరిశీలకులు పి. శ్రీనివాస,.డి. టి. అనుదీప్, యం పి డి వో నోడల్ ఆఫీసర్ బిక్షపతి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# న్యాయవాదిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

- వేములవాడ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
రంగారెడ్డి జిల్లా చేవెళ్ల కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న మహిళా న్యాయవాది స్వప్నను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం అన్నారు. గురువారం హత్యకు నిరసనగా కోర్టు ప్రధాన ద్వారం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సదానందం మాట్లాడుతూ న్యాయవాదిగా స్వప్న ప్రాక్టీస్ చేస్తూ ఎదుగుతున్న సమయంలో ఇలాంటి సంఘటన జరగడం దారుణమని, నిందితుల తరపున ఏ న్యాయవాది వకాలత్ వెయ్యొద్దని న్యాయవాదులను కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, మహిళ రిప్రజెంటివ్ జక్కుల పద్మ, సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నాం.

- బేషరతుగా బహిరంగంగా క్షమాపణలు చెప్పాలి.
- ఓసి సామాజిక సంక్షేమ సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు



**భారతీయ వెలుగు–కరీంనగర్:**
ఒక ఓసి సామాజిక వర్గాన్ని లక్ష్యంగా చేసుకొని జాతి నెపమున కించపర్చుతూ వారి మనోభావాలను అగౌరపర్చుతూ ఓసి ల ఐక్యతకు గొడ్డలి పెట్టులా మారిన బుధవారం సీఎం రేవంత్ రెడ్డి చేసిన బాధ్యతా రాహిత్యపు అనుచిత వ్యాఖ్యలను ఓసి ఐకాస తరపున తీవ్రంగా ఖండిస్తూ ఆయన బేషరతుగా బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని నాయకుల తో కలిసి పోలాడి రామారావు డిమాండ్ చేశారు. గురువారం కరీంనగర్ లోఐకాస నాయకుల తో కలిసి నిర్వహించిన ప్రత్యేక సమావేశం లో పోలాడి రామారావు మాట్లాడుతూ సిఎం రేవంత్ వ్యాఖ్యలు దిగజారుడు ఓటు బ్యాంక్ రాజకీయాలకు నిదర్శనం అన్నారు. తాజా మాజీ సిఎం పై మీకు రాజకీయ వైరుధ్యాలు ఉండటాన్ని మేము తప్పు పట్టడం లేదు అది రాజకీయాల్లో మీరు మీరు క్షేత్ర స్థాయిలో విది విధానాల మీద హుందా తనంగా సద్ విమర్శలు చేసుకోండి ,కానీ అదే సామాజిక వర్గీయులైన ఇతర మాజీ ప్రజా ప్రతినిధుల తో సహా వారి జాతి మొత్తాన్ని కించపరిచే సీఎం రేవంత్ రెడ్డి అహంకారపూరిత వ్యాఖ్యలు సరి కాదు. ఇదే ముఖ్యమంత్రి ఉన్న పార్టీ లో పెద్దలు దివంగత మాజీ ముఖ్యమంత్రులు జలగం వెంగళరావు, కాసు బ్రహ్మానందరెడ్డి, కోట్ల విజయభాస్కరరెడ్డి, మర్రి చెన్నారెడ్డి , వై ఎస్ రాజశేఖర రెడ్డి గార్లు సీఎం లుగా భేషుగ్గా అందరిని కలుపు కొని పరిపాలన సాగించి మన్ననలు పొందారన్నారు. మరో మైనారిటీ ఓసి సామాజిక వర్గానికి చెందిన పెద్దలు దివంగత నేత పీవీ నరసింహారావు ఉమ్మడి ఏపీ సీఎం గా దేశ ప్రధానిగా పరిపాలన సాగించి మన్ననలు పొందలేదా , పెద్దలు దివంగత మహానేత జువ్వాడి చొక్కారావు, చలిమెడ ఆనందరావు, దివంగత నేత లు సుధాకర్ రావు, పురుషోత్తం రావు, చకిలం శ్రీనివాస్ రావు లు మంత్రులుగా హుందాగా వ్యవహరించారని, ప్రజా క్షేత్రంలో దివంగత నేత వెలిచాల జగపతి రావు లాంటి నేతల వైఖరి భేష్ అని తెలంగాణ ప్రజలు మెచ్చుకోలేదా అప్పుడు మీరెక్కడ ఉన్నారు మిస్టర్ సిఎం రేవంత్ రెడ్డి సర్,ఇంతెందుకు గతంలో మీరు కొన్ని సందర్భాల్లో తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పాత్ర ప్రముఖ మైనదని పొగిడిన సందర్భాలు ఉన్నాయి
ఒక వైపు మేమంతా ఓసి ల ఐక్యతకు పాటు పడుతూ ఓసియేతరలను కూడా మన న్యాయమైన డిమాండ్లకు మద్దతు కూడ గడుతూ డిమాండ్ల సాధనకు సంఘటితంగా దేశ రాజధాని నడి ఒడ్డున పోరాటం చేస్తున్న తరుణంలో సీఎం రేవంత్ రెడ్డి వెలమ జాతి పేరుతో ఆ సామాజిక మొత్తం వర్గాన్ని కించపరిచే బాధ్యతా రాహిత్య వైఖరి వల్ల ఆ సామాజిక వర్గీయులకు తీవ్ర మనస్తాపానికి గురి చేసిందని రామారావు ఆరోపించారు. గతంలో కూడా అనేక సార్లు జాతి నెపంతో కించపరిచే బాధ్యతా రాహిత్య వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ సీఎం పదవి కుర్చీ కే తలవంపులు తెచ్చారని మండి పడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే తన వ్యాఖ్యల పై బహిరంగంగా క్షమాపణలు చెప్పి హుందాగా వ్యవహరించాలని లేకుంటే మీరు చరిత్ర హీనులుగా మిగిలిపోతారని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో ఐకాస రాష్ట్ర నాయకులు అండెం రమణారెడ్డి. కొత్తకొండ రవీందర్ రావు, చీటి రవీందర్ రావు, ద్యావన పల్లి రాంకిషన్ రావు, జిల్లా అంజయ్య, విక్రమ్ నరసింగారావు, తీగల లక్ష్మణ్ రావు, తోపు శ్రీనివాస్ , గడ్డం తిరుపతి రెడ్డి తదితరుల తో కలిసి ఓసి ఐకాస జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీ ఉరివేసుకొని మృతి

- కేసు నమోదు చేసి విచారణ చేస్తామని తెలిపిన
- వెల్దుర్తి పోలీస్ శాఖ సిబ్బంది





**భారతీయ వెలుగు వెల్దుర్తి మసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 5**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంబస్వాపూర్ గ్రామానికి చెందిన మధరబోయిన దేవమ్మ (31), భర్త మహిపాల్, వృత్తి చెందాడని మృత్తడి భార్య దేవమ్మ స్థానిక వెల్దుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేయడం జరుగుతుందని పోలీస్ శాఖ సిబ్బంది తెలియజేశారు మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంబస్వాపూర్ గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ. అని భర్త మధరబోయిన మహిపాల్ సుమారు 35 సంవత్సరాలు ఉంటాడని గురువారం నాడు ఉదయం తమ నివాసంలోని గదిలో పచ్చ రంగు గుడ్డతో ఉరివేసుకుని మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తండ్రి మల్లయ్య తల్లి కిష్టమ్మ భార్య దేవమ్మ తెలిపారని సమాచారం అందుకున్న అనంతరం కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకోగా, అప్పటికే ఆయన మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి ఇద్దరు కూతురులు ఉన్నారు అని సంఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు. మృతుడి ఆర్థిక దేహాన్ని తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తడిచామని పోలీస్ శాఖ సిబ్బంది తెలియజేశారు

# కేసీఆర్‌పై చార్జిషీట్?

» ఫోన్ ట్యాపింగ్ కేసులో 2 వారాల్లో దాఖలుకు సిట్ ఏర్పాట్లు
» పక్కా ఆధారాలతో అభియోగాలు
» ఆర్థిక లబ్ధి, రాజకీయప్రయోజనాలపై ఫోకస్
» సాక్షులుగా రివ్యూ కమిటీలోని అధికారులు
» అప్రూవర్‌గా ఒక ఐఏఎస్ అధికారి!
» నిందితుల జాబితాలో ప్రభాకర్‌రావు కుమారుడు



ఫోన్ ట్యాపింగ్ కేసులో రెండు వారాల్లో నేరాభియోగ పత్రం (చార్జిషీట్) దాఖలు చేయాలని సిట్ నిర్ణయించినట్టు తెలిసింది. మాజీ సీఎం కేసీఆర్‌తోపాటు కేటీఆర్, హరీశ్‌రావు, మరికొందరు ప్రముఖుల పాత్రపై సాక్ష్యాధారాలను సిద్ధం చేసుకున్నట్టు సమాచారం. చార్జిషీట్ దాఖలు కోసం అధికారులు సన్నాహాలు ప్రారంభించారు. సిట్ చీఫ్ బుధవారం దర్యాప్తు బృందంతో సమావేశమయ్యారు. ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పాత్ర వహించిన ఒకరిద్దరిని చార్జిషీట్ వేసేలోపు అరెస్టు చేసే అవకాశాలు ఉన్నట్టు తెలిసింది. కొత్తగా మరో ఐదారుగురి పేర్లను నిందితుల జాబితాలో చేర్చనున్నట్టు సమాచారం. ఫోన్ ట్యాపింగ్ కేసును అధికారులు రెండు కోణాల్లో విశ్లేషిస్తున్నారు. అధికార మార్గాల్లో జరిగిన అక్రమ ఫోన్ ట్యాపింగ్ (మావోయిస్టుల పేరిట) ఒకటికాగా, అనధికారికంగా ప్రైవేటు వ్యక్తుల ఇళ్లలో, కార్యాలయాల్లో జరిగిన ట్యాపింగ్ వ్యవహారం మరొకటి. ఇందులో అధికారిక మార్గంలో జరిగిన అక్రమ ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి అప్పటి ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్‌రావు, ఆయన బృందం, నిఘా, బెదిరింపులకు సంబంధించి అప్పటి టాస్క్‌ఫోర్స్ చీఫ్ రాధాకిషన్‌రావు పాత్రపై ఇప్పటివరకు లభించిన ఆధారాలతో చార్జిషీట్ దాఖలుకు సిట్ అధికారులు సన్నద్ధమైనట్టు తెలిసింది. ట్యాపింగ్ కోసం ఆదేశాలు ఇవ్వడం, రాజకీయంగా, ఆర్థికంగా లబ్ధిపొందడం నేపథ్యంలో.. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నాటి మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎంపీ సంతో?షరావుతోపాటు మరో ఇద్దరు ప్రముఖుల పాత్రపై పూర్తి సాక్ష్యాధారాలతో నేరాభియోగాలు నమోదు చేయనున్నట్టు సమాచారం. ఫోన్ ట్యాపింగ్‌కు అనుమతులిచ్చిన రివ్యూ కమిటీలోని అధికారులను ఈ కేసులో సాక్షులుగా, ఒక ఐఏఎస్ అధికారిని అప్రూవర్‌గా చూపించనున్నట్టు తెలిసింది. ట్యాపింగ్ సమాచారాన్ని అడ్డం పెట్టుకుని సదరు ఐఏఎస్ అధికారి ద్వారా భూముల గోల్‌మాల్ జరిగిన వ్యవహారంలో లబ్ధిపొందిన వారి ఆధారాలను సిట్ అధికారులు సేకరించినట్టు సమాచారం. ఇక ఈ కేసులో ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్‌రావు కుమారుడు నిశాంత్‌రావును నిందితుల జాబితాలోకి చేర్చే అవకాశాలున్నట్టు తెలిసింది. కేసు నమోదై రెండేళ్లు అవుతున్న నేపథ్యంలో ఇప్పటివరకు జరిగిన సిట్ దర్యాప్తును సమీక్షించుకుని, తదుపరి చర్యల కోసం ఒక వ్యూహాన్ని రూపొందించుకున్నట్టు సమాచారం.

# మెదక్ పట్టణంలో ఆరు ఏడు ఎనిమిది వార్డులలో మున్సిపాలిటీ నిలబడిన అభ్యర్థులకు మద్దతుగా ప్రచారాన్ని నిర్వహించిన

- మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు
- మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్



**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 5**
మెదక్ జిల్లాలోని గురువారం నాడు మెదక్ మున్సిపాలిటీలో 6,7,8వ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించిన మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందిస్తున్నారని ప్రచారంలో వివరించారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం వల్లే మెదక్ అభివృద్ధి కుంటుపడిందని ఆరోపంచారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 200 కోట్ల రూపాయలు మెదక్ అభివృద్ధికి కేటాయించమని తెలిపారు. మెదక్ పట్టణ సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపాలిటీ చైర్మెన్ చంద్రపాల్, మ్యడం బాలకృష్ణ,పట్టణ అధ్యక్షులు గంగాధర్, మున్సిపాలిటీ కౌన్సిలర్స్ అభ్యర్థులు, హరిత నర్సింగరావు, ఆరిఫ్ అంజద్, జయశ్రీ,నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్న కల్వల

- 36వ డివిజన్ లో దూసుకుపోతున్న ప్రచారం
- ఎయిర్ కండీషన్ గుర్తుకు పెరుగుతున్న మద్దతు
- ప్రజాధరణకు కృతజ్ఞతలు చెబుతున్న కల్వల శిరీష సంజీవ్



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 05:** ప్రజా ఆధరాభిమానాలకు కృతజ్ఞులమై ఉంటామని... రామగుండం నగరపాలక సంస్థ 36వ డివిజన్ లో కార్పొరేటర్ అభ్యర్థి కల్వల శిరీష సంజీవ్ అన్నారు. గురువారం డివిజన్ లో ముమ్మర ప్రచారం చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నాటి నుండి 36వ డివిజన్లో కార్పొరేటర్ అభ్యర్థి ఉండబోతున్న విషయం తెలిసినప్పటి నుండి డివిజన్లో ప్రజలు వారి మద్దతును మాజీ కార్పొరేటర్ కల్వల శిరీష సంజీవ్ కు ఇవ్వడం పట్ల వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. వారి నమ్మకాన్ని వోమ్ము చేయకుండా డివిజన్ విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరుగుతుందన్నారు. తమ ఎయిర్ కండీషన్ గుర్తును ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. డివిజన్లో సమస్యలు పరిష్కరించి.. పరిష్కరించే సత్తా కేవలం కల్వల శిరీష సంజీవ్ కు ఉందని ప్రజలు నమ్ముతున్నారన్నారు. ఇప్పటికే డివిజన్లో పరిస్థితులను, సమస్యలను పూర్తిగా తెలిసిన వ్యక్తిగా ఉండడం, అంతే కాకుండా ప్రతి సమస్యపై లోతుగా సర్వే కూడా ఇప్పటికే నిర్వహించామని తెలిపారు. భావితరాల భవిష్యత్తు, యువత ఎదుర్కొంటున్న సమస్యలు, మహిళలకు ఉపాధి ఏర్పాట్లు, డివిజన్ అభివృద్ధి లాంటి అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. దానిలో భాగంగా ప్రతి కాలనీని పూర్తి తిరుగుతూ రావడం జరుగుతుందన్నారు. దీనితో పాటు ప్రజలు తమపై నమ్మకంతో వారి చూపిస్తున్న ఆధరణను మరువలేమన్నారు. కాగా, డివిజన్ అభివృద్ధి బాటలో ముందుకు పోవాలంటే ప్రతి ఒక్కడు ఒక్క తాటిపైకి వచ్చి తమ ఎయిర్ కండీషన్ గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో 36వ డివిజన్, మహిళలు, శాంత, జెమునా, రజిత, లహరి, ప్రేమ లత, బస్తి వాసులు, శ్రీను, సతీష్ సరేష్, ప్రదీప్, కార్తీక్, పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మె – – భవన నిర్మాణ కార్మికులు సమరశంఖం పూరించాలి : రాజకుమారి




**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 5**
కేంద్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల హక్కులను కాలరాస్తూ, కార్మిక సంక్షేమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే విధంగా తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జమ్మికుంట మండలం జిల్లా నాయకురాలు రాజకుమారి డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు అమలులో ఉన్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి సంబంధించిన మూడు ప్రధాన చట్టాలను రద్దు చేసి, వాటిని సోషల్ సెక్యూరిటీ కోడ్స్‌లో విలీనం చేయడం ద్వారా కార్మికుల జీవన భద్రతను తీవ్ర ప్రమాదంలోకి నెట్టుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చర్య వల్ల లక్షలాది భవన నిర్మాణ కార్మికులు అనేక సంవత్సరాలుగా పొందుతున్న సంక్షేమ పథకాలు పూర్తిగా నిలిచిపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆమె తెలిపారు.
భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు ద్వారా అందుతున్న ప్రమాద భీమా, ఆరోగ్య సహాయం, పిల్లల విద్యా సహాయం, పెన్షన్, ప్రసూతి సహాయం వంటి అనేక కీలక పథకాలను నిర్వీర్యం చేయడమే కేంద్ర ప్రభుత్వ అసలైన ఉద్దేశమని రాజకుమారి ఆరోపించారు. కార్మికుల రక్తం, చెమటతో నిర్మించిన దేశంలోనే కార్మికుల హక్కులను కాలరాసే విధంగా ఈ విధానాలు ఉన్నాయని ఆమె విమర్శించారు.
ఇప్పటివరకు లేబర్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో పారదర్శకంగా అమలవుతున్న కార్మిక సంక్షేమ కార్యక్రమాలను పక్కన పెట్టి, గుజరాత్‌కు చెందిన ఇద్దరు కార్పొరేట్ దిగ్గజాలకు అనుబంధంగా ఉన్న ప్రైవేటు సంస్థలకు కార్మిక వ్యవహారాలన్నీ అప్పగించే కుట్ర జరుగుతోందని ఆమె తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇది కార్మికులపై కార్పొరేట్ ఆధిపత్యాన్ని మోపే ప్రయత్నమని, దీని వల్ల కార్మికులు పూర్తిగా ప్రైవేటు సంస్థల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన పరిస్థితి వస్తుందని ఆమె హెచ్చరించారు.
కేంద్ర ప్రభుత్వ ఈ విధానాలు అమలులోకి వస్తే భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులు తీవ్రమైన అన్యాయానికి గురవుతారని, వారి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని రాజకుమారి తెలిపారు. కార్మికుల జీవన భద్రతను కాపాడాల్సిన ప్రభుత్వమే వారిని కార్పొరేట్ బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తోందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఈ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12న జరగనున్న సార్వత్రిక సమ్మెకు భవన నిర్మాణ కార్మికులందరూ సంపూర్ణ మద్దతు తెలపాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమ్మెలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రంగాల కార్మికులు బంద్ పాటించి, పనులకు వెళ్లకుండా సమ్మెలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.
కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ఈ సమ్మె అత్యంత కీలకమని, ఇది కేవలం ఒక రోజు సమ్మె కాదని, భవిష్యత్తు తరాల కార్మికుల జీవన భద్రత కోసం చేపట్టిన పోరాటమని ఆమె పేర్కొన్నారు. కార్మికులు ఐక్యంగా పోరాడితేనే కేంద్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక ఇవ్వగలమని, అప్పుడే కార్మిక వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకునే పరిస్థితి వస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.
జమ్మికుంట మండలంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ కార్మికులు, ఇతర అసంఘటిత రంగాల కార్మికులు అందరూ ఈ సార్వత్రిక సమ్మెలో పాల్గొని తమ హక్కుల కోసం పోరాడాలని రాజకుమారి ఈ సందర్భంగా మరోసారి విజ్ఞప్తి చేశారు
ఈ కార్యక్రమం లో యూనియన్ జిల్లా నాయకురాలు రాజకుమారి. కుమ్మర లక్ష్మీ ఉపాధ్యక్షురాలు. సహా కార్యదర్శి స్టెప్ రాజ్ . లక్ష్మి. సదన్న కార్యదర్శి. చంద్రయ్య కార్యదర్శి. బత్తుల కవిత. సంపత్ సహకార దర్శి. రాజమల్లు. సమ్మయ్య జాడి. సిరిమల్లె రాజు. జాడి మహేష్. రామస్వామి తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 8వ తేదీ నుండి 11వ తేదీ వరకు వార్షిక ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపిన

**– కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు**

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 5**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని శ్రీమతి రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో చదువుతున్న ఎంపీసీ, బైపిసి ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఫిబ్రవరి 8వ తేదీ ఆదివారం నుండి 11 ఫిబ్రవరి బుధవారం వరకు ఉదయం మధ్యాహ్నం వార్షిక ప్రాక్టికల్ పరీక్షలు వెల్దుర్తి మండల కేంద్రంలో ఉన్నటువంటి శ్రీమతి రామారావు సరస్వతి కళాశాలలో నిర్వహించడం జరుగుతుందని ప్రాక్టికల్ రోజు బ్యాచ్ వైస్ గా హాజరు కావాలని. ఎవరైనా హాజరు కానట్లయితే ప్రాక్టికల్ లో ఫెయిల్ కావడం జరుగుతుందని ప్రతి ఒక్కరు కూడా ప్రాక్టికల్స్ కు హాజరు కావాలి తెలియజేయడం జరుగుతుందని పత్రిక ముఖంగా తెలుపుతున్నామని వారు అన్నారు . కళాశాలలో విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వడం జరుగుతుంది ప్రాక్టికల్స్ లో ఫెయిల్ అయినటువంటి విద్యార్థులకు కూడా హాల్ టికెట్ ఇవ్వడం జరుగుతుంది అందరూ వచ్చి కళాశాలలో తీసుకోగలరు వారు తెలియజేశారు విద్యార్థులు సకాలంలో స్పందించి హాల్ టికెట్లను తీసుకొని పరీక్షలు రాసి ఉత్తీర్ణులు కావాలని వారు తెలియజేశారు

## "ఒక ఫోన్ కాల్... ఒక మెసేజ్... చాలు"

**– పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 05:**
ఒక ఫోన్ కాల్ చేయండి... ఒక మెసేజ్ పంపండి. భయం వీడండి... ధైర్యంగా ఫిర్యాదు చేయండి. మహిళలు, బాలికల భద్రతకు భరోసాగా, అండగా రామగుండం షీ టీమ్స్ ఎప్పుడూ అందుబాటులో ఉంటాయని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో మహిళలు,బాలికల భద్రత కోసం షీటీమ్స్ నిరంతరంగా సేవలు అందిస్తున్నాయని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పోలీస్ శాఖపై,షీ టీమ్స్‌పై నమ్మకం, భరోసాతో మహిళలు, బాలికలు తమపై జరుగుతున్న వేధింపులపై ధైర్యంగా ఫిర్యాదు చేయడానికి ముందుకు వస్తున్న వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతోందన్నారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో పెద్దపల్లి జోన్‌లో ఒక షీ టీమ్, మంచిర్యాల జోన్ పరిధిలో రెండు షీ టీమ్స్ పనిచేస్తున్నాయి. మహిళలు, బాలికలు, పిల్లలను ఎవరు అయినా వేధిస్తే వెంటనే సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు. షీ టీమ్ వాట్సాప్ నంబర్: 6303923700
పెద్దపల్లి జోన్ షీ టీమ్: 8712659386
మంచిర్యాల జోన్ షీ టీమ్: 8712659385, అదేవిధంగా డయల్ 100కు కాల్ చేయవచ్చని సూచించారు. మహిళలు,బాలికలు సురక్షిత ప్రయాణం కోసం టీ సేఫ్ (ట్రావెల్ సేఫ్) యాప్‌ను వినియోగించుకోవాలని కోరారు.

## భీమన్న 13 రోజుల హుండీ ఆదాయం1.72 కోట్లు



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి హుండీల లెక్కింపు గురువారం భీమేశ్వర సదన్ లోని పార్కింగ్ ప్లేస్ లో జరిగింది. 13 రోజులకు గాను 1,72,76,469 రూపాయల నగదు, బంగారం 75 గ్రాములు 300 మిల్లి గ్రాములు, వెండి 06 కిలోల 800 గ్రాములు వచ్చినట్లు ఆలయ ఈవో ఎల్. రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ హుండీల లెక్కింపులో ఆలయ ఉద్యోగులతోపాటు, శివరామకృష్ణ భజన మండలి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీఎఫ్, హోంగార్డ్ సిబ్బంది భద్రతా చర్యలు చేపట్టారు.

## ప్రభుత్వ డ్యూటీ సమయాల్లో ఆసుపత్రి విడిచి ప్రైవేట్ హాస్పిటల్‌లో సేవలు

**– డాక్టర్ చెగొండ శ్రీనివాస్ పై కఠిన చర్యలు తీసుకోవాలి : చెల్పూరి రాము**



**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 5**
తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఎదుట ఈ రోజు తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో విధులు నిర్వహించాల్సిన వైద్యులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల పేద ప్రజల మానవ హక్కులు ఉల్లంఘించబడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.
హుజురాబాద్ ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ డ్యూటీ డాక్టర్‌గా పనిచేస్తున్న డాక్టర్ చెగొండ శ్రీనివాస్ తన విధుల సమయంలో కేవలం ఆసుపత్రికి వచ్చి హాజరు వేసుకుని, అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిని విడిచిపెట్టి జమ్మికుంట పట్టణంలోని తన స్వంత వరుణ్ సాయి ఆర్థోపెడిక్ హాస్పిటల్‌లో ఓపీ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కారణంగా ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చే పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.
ఈ అక్రమాలపై మొదటగా 26-10-2024 న తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని, అనంతరం కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేయగా, డాక్టర్ చెగొండ శ్రీనివాస్‌కు సంబంధించిన డిప్యూటేషన్‌ను రద్దు చేస్తూ శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని లేఖ ద్వారా తెలియజేశారని అన్నారు. అయితే ఇది సరిపోదని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న డాక్టర్‌పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.
డాక్టర్ చెగొండ శ్రీనివాస్ ప్రభుత్వ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం మాత్రమే కాకుండా, ప్రభుత్వ వేతనం పొందుతూ ప్రైవేట్ హాస్పిటల్‌లో అక్రమంగా వైద్య సేవలు అందించడం ద్వారా ప్రభుత్వ నియమాలను ఉల్లంఘించారని ఆరోపించారు. ఈ చర్యల వల్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలపై ప్రజల విశ్వాసం దెబ్బతింటోందని తెలిపారు.
ఫిర్యాదును సవివరంగా పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణనలోకి తీసుకుని, వైద్య విధాన పరిషత్ కమిషనర్‌కు నోటీసులు జారీ చేసినట్లు చెల్పూరి రాము తెలిపారు. డాక్టర్ చెగొండ శ్రీనివాస్‌పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కమిషన్ ఆదేశించినట్లు వెల్లడించారు.
అలాగే, డాక్టర్ చెగొండ శ్రీనివాస్‌కు సంబంధించిన మెడికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ లైసెన్సును రెండు నుండి ఐదు సంవత్సరాల వరకు రద్దు చేయడంతో పాటు, ప్రభుత్వ సేవల నుండి తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని తమ ఫిర్యాదులో స్పష్టంగా కోరినట్లు తెలిపారు. ఈ విషయంపై తగిన న్యాయం జరగని యెడల, 10-04-2026 న తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఎదుట మళ్లీ హాజరుకావాలని కమిషన్ సూచించినట్లు ఆయన అన్నారు.
ప్రభుత్వ ఆసుపత్రుల్లో విధులు నిర్వర్తించే వైద్యులు బాధ్యతగా పని చేయకపోతే పేద ప్రజల ప్రాణాలే ప్రమాదంలో పడతాయని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని చెల్పూరి రాము డిమాండ్ చేశారు.

## ప్రజల సమస్యలే ప్రాధాన్యం నర్సాపూర్ అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం --

**– నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ఆవుల రాజిరెడ్డి**



**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 5**
మెదక్ జిల్లానర్సాపూర్ పట్టణంలోని 10, 11 వార్డులలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అభ్యర్థులు క్రాంతి కుమార్, వినీత్ మద్దతుగా నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలోపాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డిమాట్లాడుతూ,"నర్సాపూర్ పట్టణాన్ని అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేసి, ప్రజలకు గౌరవప్రదమైన జీవన ప్రమాణాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ ఏకైక లక్ష్యం. ప్రజలను మభ్యపెట్టే అసత్య హామీలు కాదుఅమలు చేయగలిగే, ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొచ్చే అభివృద్ధి కార్యక్రమాలతోనే కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుంది" అని స్పష్టం చేశారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ, నాణ్యమైన అంతర్గత రహదారులు, పరిశుభ్రమైన పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పూర్తి కట్టుబాటుతో పనిచేస్తుందని తెలిపారు.పేద, మధ్యతరగతి కుటుంబాలకు అవసరమైన మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పట్టణ వ్యాపారులు, చిరు వ్యాపారుల అభివృద్ధికి సహాయక చర్యలు మహిళల భద్రత, స్వయం ఉపాధి అవకాశాల పెంపు యువతకు నైపుణ్య శిక్షణ, ఉద్యోగ అవకాశాల కల్పన పట్టణ అభివృద్ధిలో పారదర్శక పాలన, అవినీతికి తావులేని పరిపాలన పర్యావరణ పరిరక్షణతో కూడిన పట్టణ అభివృద్ధి హరిత కార్యక్రమాలు
ప్రజల సమస్యలే తమ పాలనకు పునాది అని, ప్రజల విశ్వాసమే తమ అసలైన బలమని ఆవుల రాజిరెడ్డి పేర్కొన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి, నర్సాపూర్ పట్టణ అభివృద్ధికి కొత్త ఊపిరి, కొత్త దిశ అందించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.
ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా, విజయవంతంగా నిర్వహించారు.

## అల్లునూరును అభివృద్ధి చేస్తాం బిజెపికి ఒక అవకాశం ఇవ్వండి.

**– అలుగునూరు మార్పు బిజెపితోనే సాధ్యం.**

**భారతీయ వెలుగు కరీంనగర్ ఫిబ్రవరి 5**
కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయండి. 8వ డివిజన్ బిజెపి కార్పొరేటర్ అభ్యర్థి తూర్తి సంతోష్ ను గెలిపించండి. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అలుగునూర్ అభివృద్ధి , భవిష్యత్తు కోసం ఆలోచన చేసే బిజెపికి జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వాలని , అలుగునూరు సమగ్ర అభివృద్ధి , మార్పు బిజెపి తోనే సాధ్యమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూరులోని చేపల కాలనీ, తమిళ కాలనీ, వినాయక నగర్లో బిజెపి కార్పొరేటర్ అభ్యర్థి సంతోష్ తో కలిసి బొంతల కళ్యాణ్ చంద్ర ఇంటింటా విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు మహానగరాలు వరంగల్, హైదరాబాద్ లకు ముఖద్వారంగా ఉన్న అల్లునూరు అభివృద్ధి చెందిందా..? వెనుకబాటుకు గురైందా...? అనే విషయంపై



ప్రజలంతా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. అలుగునూరు అభివృద్ధి కోసం ఏ పార్టీ కూడా చిత్తశుద్ధితో ఆలోచన చేయలేదని , ఇక్కడి ప్రాంత వెనుకబాటు ప్రధాన కారణం ఇక్కడ అధికారం చెలాయించిన అనేక పార్టీల దేనన్నారు. ప్రధానంగా అలుగునూరు తలాపున మానేరు డ్యాం ప్రాజెక్టు ఉన్న గుక్కెడు తాగు నీళ్లు తాగలేని దయనీయ పరిస్థితి ఇక్కడ ఉందని, 50 ఏళ్ల క్రితం కట్టిన మానేరు డ్యామ్ నుండి కనీసం ప్రజలకు తాగునీళ్లు అందించడానికి కృషి చేయలేని పార్టీలకు మళ్లీ ఎందుకు అవకాశం ఇవ్వాలని ఆయన ప్రశ్నించారు. మోసపూరిత హామీలు, మాయ మాటలు చెప్పే పార్టీల కు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలనీ, ఇక్కడి ప్రాంత ప్రజల సమస్యలు, అభివృద్ధి కోసం కృషి చేసే బిజెపి పార్టీకే ఈ ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహాయ సహకారాలతో 8వ డివిజన్ సమగ్రాభివృద్దే ధ్యేయం గా, అలుగునూరు డివిజన్ ప్రజల సంక్షేమం , బిజెపి లక్ష్యం గా అలుగునూరు మార్పు చేయాలనే సంకల్పంతో ఉన్న బిజెపికి ఈ ఎన్నికల్లో మద్దతు ఇచ్చి, . కమలం పువ్వు గుర్తుకు ఓటేసి , బిజెపి కార్పొరేటర్ అభ్యర్థి తూర్తి సంతోష్ ను గెలిపించాలని కోరారు. అలుగునూర్ మార్పు కోసం పది ప్రధాన అంశాలను పరిష్కరించాలనే లక్ష్యంతో బిజెపి ఎన్నికల్లో పోటీ చేస్తుందని తెలిపారు. ముఖ్యంగాడివిజన్ మొత్తానికి 24 గంటల తాగు నీటి సౌకర్యం, డివిజన్లో పెండింగ్లో ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణల పూర్తి.. వీధిదీపాల ఏర్పాటు. నూతన స్మశాన వాటిక నిర్మాణం, వైకుంఠ రథం, కర్మకాండ నిలయం.,వరంగల్, హైదరాబాద్ రూట్లలో కరీంనగర్ పట్టణ స్వాగత తోరణం, నూతన బస్ స్టాప్ లు, సులబ్ కాంప్లెక్స్ నిర్మాణం..అలుగునూరు డివిజన్ మొత్తానికి వాడల పేర్లతో, రోడ్డు నంబర్లతో శాశ్వత చిరునామాలు గూగుల్ మ్యాపింగ్ తో.. అలాగే డివిజన్లోని అనుబంధ ప్రాంతాలకు అలుగునూరు 2 కింద అధికారిక గుర్తింపు, శ్రీ వెంకటేశ్వర కాలనీ, హుస్సేన్ నగర్, క్రిస్టియన్ కాలనీ, చేపల కాలనీ , తమిళ కాలనీ, వినాయక నగర్ లకు గుర్తింపు కోసం చర్యలు., డివిజన్లోని అర్హులైన ప్రతి ఒక్కరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందించడానికి కృషి., అత్యాధునిక వసతులతో హెల్త్ కేర్ సెంటర్, ఓపెన్ జిమ్, క్రీడా ప్రాంగణం , ప్రజల భద్రత కోసం ముఖ్య కూడలిలో సీసీ కెమెరాల ఏర్పాటు.డివిజన్లోని ప్రజల సమస్యల నమోదు కోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్., చేపల కాలనీ కెనాల్ సమీపంలో నూతన ఫిష్ మార్కెట్, కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం... డివిజన్లో మహిళలు, యువకులు , రైతుల ఉపాధి కల్పన కోసం కృషి... లాంటి ప్రాధాన్యత అంశాలతో ఎన్నికల్లో పోటీ చేస్తున్న బిజెపి కి ఈఎన్నికల్లో మద్దతు ఇచ్చి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలందరినీ కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్ అభ్యర్థి తూర్తి సంతోష్, నాయకులు సిరిసిల్ల నరసయ్య, వినయ్, చిందం అంజి, మహిళా నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

Publishers Gunnala lavanya   Printers VASISTA PRINTERS Pothuganti Rajanna, 18-97#306, 3rd Floor, Rajini gandha Complex , kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Aditar Gunnala Anilreddy Phone 9642844456, 9705043131